# కరీంనగర్ ప్రభాత వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 13, మార్చి 2024 | 16 పేజీలు


పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు

## అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్






2లో...

గులాబీ జెండా

# తెలంగాణకు రక్ష

2లో..



కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు తమాషాకి ఓట్లు వెయ్యదని, రాష్ట్రాన్ని అదోగతి పాలు చెయ్యదని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఉన్నత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేసీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీ మైదానంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కదనభేరి సభను నిర్వహించారు. ఈ కదన భేరి సభలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై తనదైన శైలిలో విమర్శించారు... కరీంనగర్ లక్ష్మి గడ్డ అని, అందుకే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇక్కడి నుండే శ్రీకారం చుట్టనున్నారు.. వ్యవసాయ స్థిరీకరణ కోసం అనేక ప్రయత్నలు చేసి విజయం సాధించామన్నారు.

తెలంగాణ ప్రజల గుండెచప్పుడు బీఆర్ఎస్

కేంద్రాన్ని, రాష్ట్రాన్ని ప్రశ్నించేది బీఆర్ఎస్

తమాషాకి ప్రజలు ఓట్లు వెయ్యద్దు

కరెంట్ కోతలు లేని పాలన రాష్ట్రంలో అందించాం

త్రాగునీటి కోసం భగీరధ ప్రయత్నం చేశాం

ఆరు గ్యారెంటీలు అమలు ఏమైందో కాంగ్రెస్ చెప్పాలి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దు

మాజీ ఎంపీ వినోద్ కుమార్

2లో..






# అడుగంటుతున్న భూగర్భజలాలు



## రైతు కంట కన్నీళ్ళేనా..?

గంగాధర,ప్రభాతవార్త: ఆరు గాలం కష్టపడి అష్ట కష్టాలకు ఓర్చి యాసంగి పంట లాభాదాయకమని బావించి పంటలు వేసుకుంటే భూగర్భ జలాలు అడుగంటి రైతులకు తీవ్ర నష్టం పొంచి ఉండనుంది. రైతుల కంట కన్నీళ్ళే.. మిగులుతాయేమో అనే మీమాంసలో రైతుల పరిస్థితి ఉంది. గంగాధ మండలంతో పాటు రామడుగు మండలం కలుపుతూ వరదకాలువ ఉండగ కాలువలో నీరు సంవృద్ధిగా నిలువ చేస్తే దాదాపు చూట్టూ ఉన్న ప్రాంతాల బావులకు భూగర్భ జలాలు అందుతాయి.

2లో..

అభివృద్ధి పనులు

# వేగవంతం చేయండి

- తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడండి - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

16లో...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు.



# గులాబీ జెండా తెలంగాణకు రక్ష





మొదటి పేజి తురువాయి..

ఈ కదన భేరి సభలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలపై తనదైన శైలిలో విమర్శించారు... కరీంనగర్ లక్ష్మి గడ్డ అని, అందుకే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఇక్కడి నుండే శ్రీకారం చుట్టనున్నారు.. వ్యవసాయ స్థిరీకరణ కోసం అనేక ప్రయత్నాలు చేసి విజయం సాధించామన్నారు.. రైతుల కోసం రైతు బంధు అమలు చేశామన్నారు.. సాగు నీటి అవసరాల కోసం ప్రాజెక్టులు నిర్మించామన్నారు.. రైతులకు వ్యవసాయ పెట్టుబడి అందిస్తూ, 24 గంటల కరెంట్ అందిచామన్నారు. రాష్ట్ర ప్రజల తమాషాకు ఓట్లు వెయ్యొద్దనీ, ఆలోచించి ఓట్లు వేయాలన్నారు... మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓటు శాతం తేడాతో కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్ర పరిస్థితి ఎలా ఉందో చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మ గౌరవం కోసం, హక్కుల కోసం కేంద్రంతో కొట్లాడి ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, ఢిల్లీ పాలకుల దగ్గర తెలంగాణ ఆత్మ గౌరవం తాకట్టు పెడతారని ఆరోపించారు. కేంద్రాన్ని రాష్ట్రాన్ని ప్రశ్నించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలన్నారు. రాష్ట్ర పోలీసులకు రాజకీయాలు ఎందుకు అని ప్రశ్నించారు... సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో ప్రజల కోసం మాత్రమే పనిచేశామన్నారు. రాజకీయ కక్ష్యాలు పెట్టుకోలేదని, పోలీసులతో దాడుళ్లు చేపించలేదన్నారు. మత సామరస్యంతో మాత్రమే ముందుకు సాగామని చెప్పారు. గులాబీ జెండా తెలంగాణా ప్రజలకు రక్షగా ఉంటుందన్నారు. తెలంగాణ ఉన్నత వరకు బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ముస్లిం సోదరులకి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేయలేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న మాజీ ఎంపీ వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. రాష్ట్రం దిశా దశ లేకుండా అన్నామో రామచంద్ర అంటున్న సమయంలో, ఆ రోజు నాకు ఉన్న పదవులు అన్ని వదిలేసి జై తెలంగాణ అని బయలుదేరి కొట్లాడి తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. కరీంనగర్ జిల్లా పోరాటాల గడ్డ అని, ఇక్కడి నుండి ప్రారంభించానని మరోసారి స్పష్టం చేశారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతా అన్నాడు ఒక మంత్రి అని ఆరోపించారు. ఇంత అసహనం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అవసరం లేదని హితవుపలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మానవ బాంబు అవుతానని అనవచ్చా ప్రజలే ఆలోచించాలన్నారు.. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చింండ్రు అందుకే మా కంటే మంచిగా పని చేయాలన్నారు. నేను ఉన్నప్పుడు కరెంట్ కష్టాలు ఉంటే వాటిని అదిగమించనన్నారు. కరెంట్ కోతలు లేని పరిపాలన కొనసాగించామన్నారు. రైతు బందు ఇవ్వకున్నా, కరెంట్ ఇవ్వకున్నా, మాకు ఓటు వేసింండ్రు అని కాంగ్రెస్ వాళ్ళు అనుకుంటారు అందుకే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను రాష్ట్రంలో ప్రజలు గెలిపించాలన్నారు. ఒక్క నవదోయ పాఠశాల ఇవ్వని మోడీ ప్రభుత్వానికి ఎందుకు ఒక్క ఓటు వేయాలి అన్నారు. బండి సంజయ్‌కు వినోద్ కుమార్‌కు ఏమైనా పోలిక ఉందా మీరే ఆలోచించాలన్నారు.. కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క పొలం ఎండిద్దా అని ప్రశ్నించారు. ఒక ప్రణాళిక ప్రకారం పథకాలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇండియాలోనే మొట్టమొదటి సారిగా రైతు బంధు పథకం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. వానాకాలం పంటకు బోనస్ ఇస్తామని బోగస్ చేసారని కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వలన నీళ్లు ఏవిధంగా వచ్చినాయో మీ అందరికీ తెలుసన్నారు. కాళేశ్వరంలో రెండు పిల్లర్లు క్రుంగితే దానిని రిపేర్ చేయించక ఏదో జరిగిందని రద్దతం చేయడం సరికాదన్నారు. తెలంగాణ బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ బలంగా ఉండాలన్నారు. ప్రభుత్వం నడిపే విధానం ఏవిధంగా ఉందో ప్రజలు ఆలోచించాలన్నారు.. 60 ఏండ్ల స్వతంత్రంలో నేతన్నల చావులు ఆగాలి అని ప్రత్యేకంగా నేతన్నల కోసం బతుకమ్మ చీరలు తీసుకువచ్చాము అన్నారు. ఆనాడు సమైక్య పాలకులను తిట్టినం కానీ ఇప్పుడు వారు అంత కంటే ఎక్కువ ఉన్నారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టాలి చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గెలిచిన నాలుగురు బీజేపీ ఎంపీలు ఏమైనా పనులు చేసింండ్రా అని ప్రశ్నించారు. దళిత బంధు తెచ్చిన ఇతర పథకాలు తెచ్చినా కులం, మతం చూడాలే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలు ఇక ఆపాలన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఏమైనా చేసిండా ప్రశ్నించారు. నియోజకవర్గం ప్రజలపై ప్రేమతో మాత్రమే నేను ఎంపీగా పోటీ చేస్తున్నానని, అబద్ధాల పునాదిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ప్రజలు మార్పు జరగాలంటే మార్పు జరిగింది కాని పంటలు ఎండిపోయి రైతుల ఏడుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తనని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కదనభేరి సభలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తదితర ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

మొదటి పేజి తురువాయి..

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవిఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్‌లోపాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాలను అమలు చేయాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనే ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటరు అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓలు సిహెచ్.మధుమోహన్, హనుమ నాయక్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడుగంటుతున్న భూగర్భజలాలు

మొదటి పేజి తురువాయి..

వరదకాలువలో నీరు సంవృద్ధిగా లేకపోవడం మూలానా గంగాధర మండలం కురిక్యాల కొండన్నపల్లి తదతర ప్రాంతాలతోపాటు రామడుగు పరిసర గ్రామ ప్రాంతాలలో సాగు నీటి కొరత ఏర్పడింది. ఇప్పటికే వరి పంటకు వివిధ రకాల తెగుల్లు రాడంతో రైతులు మోతాదుకు మించి పెట్టుబడులు పెట్టి నష్టపోతున్నారు. పైగా సాగు నీరు కొరత ఉండడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వరదకాలువలో నీరు అడుగంటడంతో కాలువ మధ్యలో నీరు ఉన్న చోట పంపులు అమర్చుతూ ఇబ్బందులు పడుతున్నామని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. వేలాధి ఎకరాలు వరదకాలువను ఆనుకొని సాగుచేస్తున్నారు. ప్రజాప్రతినిధులు అదికారులు చొరవ చూపి వెంటనే శ్రీరాం సాగర్ ప్రాజెక్టుద్వారా నీటిని విడుదల చేయాలని, వరి చిరు పొట్ట, పొట్ట దశలో ఉండడం సరియైనా సమయంలో నీరు అందకపోతే రైతులు తీవ్ర నష్టం చవి చూడాల్సి వస్తుందని వెంటనే సాగునీరు అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

*జనగామ టౌన్, మార్చి12 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, మంగళవారం పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 4234మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, మంగళవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4234మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3224ఉండగా 3172మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 52మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1109మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1062మంది విద్యార్థులు హాజరు కాగా, 47మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4333మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4234మంది విద్యార్థులు హాజరు కాగా, 99మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.72శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మంగళవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ దేవరుప్పుల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సంద ర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, మోడల్ జూనియర్ కాలేజీ, టీఎస్ డబ్ల్యు ఆర్‌జేసీ కళాశాలలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనగామలోని ప్రెస్టన్ జూనియర్ కాలేజీతోపాటు జనగామలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల, తేజస్వి జూనియర్ కళాశాలలను సందర్శించారు.

## అర్థిక ఇబ్బందులతో నేత కార్మికుడు అత్మహత్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్ చెందిన నిరుపేద నేత కార్మికుడు తడుక శ్రీనివాస్ అర్థిక ఇబ్బందులతో సోమవారం అత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు,పోలీస్ వివరాల ప్రకరం బివైనగర్ చెందని తడుక శ్రీనివాస్ అర్థిక ఇబ్బందులతో మానసిక బాధలతో అత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు.గత కొంత కాలంగా కుటంబ కలహాలతో భార్య లావణ్య, కూతూర్లు ఇద్దరు వేరుగా ఉంటున్నారు. శ్రీనివాస్‌కు పనులు లేక మానసికంగా బాద పడుతు అత్మహత్య చేసుకున్నారు. పోలిసులు కేసు నమోదు చేసి దర్యప్తు చేసున్నమని తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా పెండెం మహేంధర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు మంగళవారం జరిగాయి.ఈ ఎన్నికల్లో జగిత్యాల దేవిశ్రీ గార్డెన్ అధినేత పెండెం మహేంధర్ భారీ మెజార్టీతో గెలుపొందారు.ఇంకా ఉపాధ్యాక్షుడు మర్రిపెల్లి గంగరాజాం,కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్,కోశాధికారి రాచర్ల శ్రీనివాస్ గెలుపొందారు.కాగా మహేంధర్ ఎన్నిక పట్ల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి,కళాశ్రీ అధినేత గుండేటి రాజు,ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్‌రెడ్డి,వుటూరి శ్రీనాథ్,సిరిసిల్ల వేణుగోపాల్,రాచర్ల విజయ్,తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## పోలీస్ విధులను ఆటంకపరిచిన వ్యక్తుల రిమాండ్.. జమ్మికుంట సిఐ వరగంటి రవి

జమ్మికుంట, ప్రభాత వార్త:



పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు జమ్మికుంట సిఐ వరగంటి రవి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామం నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను జమ్మికుంట పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ లో పెట్టే క్రమంలో పోలీస్ వారి విధులను ఆటంకపరిచి ఇసుక ట్రాక్టర్లను విలాసాగర్ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. దీని విషయంగా వీరిపై కేసు నమోదు చేసి కేసులోని నిందితులు అయిన విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి అశోక్, చెవుల రాకేష్, రాచపల్లి ప్రశాంత్, చెవుల సందీప్, మోరే హరిబాబు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. పోలీస్ వారి యొక్క విధులను అనుసరిస్తూ వారి యొక్క సమయాన్ని తెలుసుకుంటూ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు తప్పవని, రాత్రి సమయాల్లో అనవసరంగా బయట తిరిగే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని పట్టణ ఇన్‌స్పెక్టర్ వి. రవి తెలిపారు.

## డెంగ్యూ వ్యాధీతో యువకుడు మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండల పరిధీలో కేశవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తనయుడు నందన్ (24) అలియాస్ చోటు గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ సంఘటనలతో కుటుంబ సభ్యులు కన్నీరు, మున్నీరుగా ఉండడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నందన్ అంత్యక్రియలు బుధవారం నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్టు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని పర్మిట్ రూమ్‌లో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. సమయపాలన ముగిసిన తర్వాత పర్మిట్ రూమ్‌లో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు అరెస్టు చేసినట్లు వివరించారు. వారి వద్ద నుండి 7 మొబైల్ ఫోన్స్, రూ. 14060 నగదును స్వాధీనం చేసుకుని వాటిని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

## గీతా కార్మికుల హక్కులకు రక్షణ కల్పించింది కాంగ్రెస్

**ఈత చెట్ల పెంపకానికి సహాకారం అందిస్తా**

**కాంగ్రెస్‌లో చేరిన జగిత్యాల,మోతె,తిమ్మాపూర్,గ్రామాల గౌడ సంఘం సభ్యులు**

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

గీత కార్మికుల హక్కులకు రక్షణ కల్పించింది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం జగిత్యాల,మోతె,తిమ్మాపూర్ గ్రామాల గౌడ సంఘ సభ్యులు,నాయకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మిక వృత్తిలో దళారి వ్యవస్థను తొలగించి,వేలం పద్దతి రద్దుచేసి,గీచే వాడిదే చెట్టు అని కాంగ్రెస్ ప్రభుత్వం గీతా కార్మికుల హక్కులను రక్షణ హక్కు కల్పించిందన్నారు.గీతా కార్మికులకు సహాకార సంఘాల ఏర్పాటు చేసినామని అన్నారు.ప్రభుత్వ భూములు భూమి కొనుగోలు పథకంకింద భూమి కొనుగోలు చేసి,కనీసం 50 శాతం రాయితీ కింద గీత కార్మికులకు భూమి కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.బెల్ట్ షాపులతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు గీతా కార్మికుల ఉపాధికి గండి పడుతోందన్నారు.ఈత వనాల పెంపకానికి సహకారం అందిస్తామని,గీతా కార్మికుల ఉపాదికి రక్షణ కల్పిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిభరోసా ఇచ్చారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :



అనారోగ్య కారణాలతో వృద్ధురాలు ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామంలో చోటు చేసుకుంది.వెనుగుమట్ల గ్రామానికి చెందిన జంగిలి రాజవ్వ(90) గత పది సంవత్సరాల నుండి అనారోగ్య కారణాలతో బాధపడుతుంది.ఎన్ని మందులు వాడినా ఆరోగ్యం బాగుపడకపోవడంతో జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి చేదబావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.ఈ విషయంపై మృతురాలి కొడుకు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిర సతీష్‌కుమార్ తెలిపారు.

## ఆర్యవైశ్యులు సంబరాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

ఎన్నో సంవత్సరాల చిరకాల వాంఛ ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు.ఈ ఏర్పాటు విషయమై మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో ఆమోదం తెలుపుతూ తీర్మానం చేసిన రాష్ట్ర మంత్రి మండలికి,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ టవర్ సర్కిల్‌లో ప్రాంతంలో పట్టణ ఆర్యవైశ్యలు స్వీట్లు పంపిణీ చేస్తూ,బాణాసంచా కాలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు.



## నేరాలు-దారుణాలు

## కదనభేరి సభకు భారీగా తరలివెళ్ళిన జమ్మికుంట బిఆర్ఎస్ శ్రేణులు



జమ్మికుంట, ప్రభాత వార్త:

మంగళవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హాజరుకానున్న కరీంనగర్ కదనభేరి సభకు బోయినపల్లి వినోద్ కుమార్ కి మద్ధతుగా హుజురాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు జమ్మికుంట బిఆర్ఎస్ బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ ఆధ్వర్యంలో సభకు భారీగా బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట సబ్ డివిజన్ పరిధీలోని తనుగుల సెక్షన్ ఆఫీస్ 33/11 కేవి సబ్ స్టేషన్ ఏఈ కార్యాలయ ఆవరణలో బుధవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ మేరకు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆపరేషన్ సబ్ డివిజన్ జమ్మికుంట కార్యాలయం నుంచి మంగళవారం ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి 1 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (జిజిఆర్ఎఫ్ - 1) జరపనున్నారు. ఈ సదస్సులో టిఎస్ఎన్‌పిడిసిఎల్ వరంగల్ సిజిఆర్ఎఫ్ - 1 చైర్ పర్సన్(ఎఫ్ఏసి) కె. తిరుమల రావు, మెంబర్ (ఫైనాన్స్) ఆర్. చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ ఎన్. నరేందర్ పాల్గొననున్నారు. తనుగుల, ఇల్లందకుంట, వీణవంక, చల్లూరు, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్ సెక్షన్స్ కు సంబంధించి వినియోగదారులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ లోకల్ కోర్టులో నూతన సర్వీసుల మంజూరు, సర్వీస్ పేరు మార్పు, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, విద్యుత్ పునరుద్ధరణ మొదలగు వాటికి సంబంధించి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు.

## వీణవంక మండల తహశీల్ధార్ గా కాళీచరణ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల తహశీల్ధార్ యం. కాళిచరణ్ ను నియమించినట్లు మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్న కాళిచరణ్ ను సిసిఎల్ఏ కరీంనగర్ కు అటాచ్ చేయగా ఆయనను కలెక్టర్ వీణవంక కు బదిలీ చేశారు.

## బెల్ట్‌షాపుకు వెళ్లిన పోలీస్ ఫిర్యాదు..

వీణవంక, ప్రభాతవార్త :

వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలోని ఓ బెల్ట్‌షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు దాడికి వెళ్లిన కానిస్టేబుల్‌ను దుకాణం యజమానురాలు అడ్డుకుంది. ఈ విషయాన్ని ఎస్సై సమాచారం ఇవ్వగా వెల్లి రా అని ఆదేశించడంతో వెనుదిరిగిన పోలీస్‌పై నన్ను ఇబ్బందులకు గురి చేసాడని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దీనిపై ఎస్సై తిరుపతి వివరణ కోరగా గతంలో కేసులు ఉండి బైండోవర్ కల్గిన వ్యక్తి, ఆమె చేసిన ఫిర్యాదులో ఎలాంటి వాస్తవం లేదని ఎస్సై తెలిపారు.

# ఎన్నికల సందర్భంగా కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు

**శంకరపట్నం, ప్రభాత వార్త:**
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు కేంద్ర బలగాలతో కలిసి స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేశవపట్నం గ్రామం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ హజరై మాట్లాడుతూ.... ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుని పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు స్వతంత్రంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించేవారికి తగిన చర్యలు తప్పవని ప్రజలకు సూచించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలకు ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా ఓటర్ లందరికి రక్షణగా మేమున్నామని కవాతు నిర్వహించారు. ఎవరైనా యువకులు వాట్సాప్ గ్రూపులలో పార్టీలకు అతీతంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా పోస్టులు చేసినట్లయితే వారికి చట్టరీత్యా చర్యలే కాకుండా 10 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ



కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ పులి వెంకటి, స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, కేశవపట్నం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

**పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం**



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ప్రభుత్వం కల్పించే ఉపాధి అవకాశాలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు శిక్షణ పొందిన గంభీరావుపేట మండల కేంద్రంలోని మహిళలకు కుట్టుమిషన్లు, సర్టిఫీకేట్లను మంగళవారం అందచేశారు. మొదటి విడతగా శిక్షణ పొందిన 30 మంది మహిళలకు సర్టిఫీకేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఒక సోసైటీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలపై ఆధారపడే మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుట్టు శిక్షకురాలు సంతోష, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, సుతారి సంఘం అధ్యక్షుడు కొండల్‌తో పాటు పలువురు కుట్టు శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
ఆర్థిక అక్షరాస్యతపై గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ బొంది రమేష్ అధ్యక్షతన సదస్సు ఏర్పాటు చేశారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ కుమార్ ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బ్యాంక్ నందు అకౌంట్ తీయడం, విభిన్న రకాల అకౌంట్స్, ఇన్సురెన్స్ పాలసీలు, మ్యూచువల్ ఫండ్స్, సుకన్య సమృద్ధి యోజన, ఏటీఎం కార్డుల వినియోగం, నెట్ బ్యాంకింగ్ సేవలు ఓటీపీల విషయంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, మినీ బ్యాంకులు తదితర వాటిపై విద్యార్థులను చైతన్య పరిచారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృతి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు వీడ్కోలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**
గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పది విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందచేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ జీవితమే పరీక్ష లాంటిదని, ఆ జీవితంలో పది పరీక్ష ఒక చిన్న పరీక్షని దీనికి విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఒత్తిడికి లోనుకాకుండా ప్రతీ విద్యార్థి పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దమ్మన్నపేట, కుర్దులింగంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కొమురయ్య, ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, తాడూరి సంపత్‌కుమార్, రాజు, శ్రీధర్, పాశం భాస్కర్, అరవీణ, దేవయ్యలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన కార్మిక సంఘం ఏర్పాటు

**పాలకుర్తి, ప్రభాత వార్త:**
కేశోరం సిమెంట్ కర్మాగారంకు అనుబంధంగా ఉన్న మైన్స్‌లో ఓబి కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న కార్మికులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షునిగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ను కార్యనిర్వాహక అధ్యక్షునిగా కేశోరం సిమెంట్ కర్మాగారం గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు మనోహర్ రెడ్డిని, అధ్యక్షులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా దాడి మహేష్, తోట మహేష్ తో పాటు పాలకుర్తి మాజీ సర్పంచ్ పరిషవేణి శ్రీనివాస్ ను సలహదారుగా మంగళవారం ఎన్నుకున్నారు. మైన్స్‌లో పనిచేస్తున్న కార్మికులంతా మంగళవారం సమావేశం అయ్యారు. పైన తెలుపబడినటువంటి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కొత్త కార్యకర్గం ఎంపికతో తమ సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. వేతనాల పెంపు, ఈఎస్ఐ, పిఎఫ్ అమలుతో పాటు బోనస్ చెల్లింపు, ఇతర సమస్యలు నూతన కార్యవర్గం అమలు చేస్తుందని కార్మికులు తమ ఆశాభావం వ్యక్తం చేశారు.



# కోరుట్ల వార్త

**రాయకల్, మేడిపల్లి, కథలాపూర్**

## కోరుట్ల నియోజకవర్గానికి రూ. కోటి ఎస్‌డీఎఫ్ నిధుల మంజూరీ

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) పథకం ద్వారా మంచినీటి వసతి కల్పన కోసం రూ. కోటి మంజూరీ చేసినట్లు సీనియర్ కాంగ్రెస్ పార్టీనాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో తాము కోరుట్ల నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంగా ఆయా గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య తమ దృష్టికి వచ్చిందని, నియోజకవర్గంలో నీటి సమస్యను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారన్నారు. దీనిపై స్పందించి నియోజకవర్గానికి రూ. కోటి మంజూరీ చేశారని, అందులో రూ. 28లక్షలు మల్లాపూర్ మండలానికి, మెట్‌పల్లి, కోరుట్ల మండలాలకు రూ. 22లక్షలు ఇబ్రహీంపట్నం మండలానికి రూ.22లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. నిధులు మంజూరీకి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా ఇంచార్జీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమిత్‌షా సమావేశానికి కోరుట్ల నేతలు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి కోరుట్ల బీజేపీ నాయకులు బయలుదేరారు. ఈ సమ్మేళనానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రావడంతో కోరుట్ల పట్టణ, మండల బూత్ అధ్యక్షులు బస్సులో బయలుదేరగా, పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ముల్కం అంజన్న, ఓంప్రకాశ్, నగేష్, సాయికృష్ణ, సంతోష్‌రెడ్డి, రవి, అశోక్, శ్యామ్, అజయ్, తాహెర్‌బాయ్, అశోక్, శ్రీనివాస్, గోపాల్, శ్రవణ్, చాంద్‌పాషా, చింటూ, మల్లేష్, మణిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**రాయికల్, ప్రభాతవార్త**



మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యారంగంలో విశేష సేవలందిస్తున్న పది మంది మహిళా ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురుతర బాధ్యత వహిస్తున్న మహిళలను పలువురు కొనియాడీ, నారీ శక్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెరుకు మహేశ్వరశర్మ, మండలాధ్యక్షుడు కస్తూరీ భాగ్యలక్ష్మీ, కార్యదర్శి గంగాధర్, నాయకులు శాంతాకుమారీ, ఉపాధ్యాయులు జ్యోతి, ఉషారాణి, రజిత, ప్రదీప తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి వాణిశ్రీ మాట్లాడుతూ మార్చి 9వ తేది నుండి మార్చి 23వ తేది వరకు పోషణ పక్వడాలో భాగంగా ఈ సంవత్సరం 3 థీమ్‌లు ఇవ్వడం జరిగిందని ఇందులో పోషణ భీ.పడాయి భీ.స్థానిక ఆహార పద్ధతులు ,పోషకాహారంపై అవగాహన కల్పించడం గర్భిణీల ఆరోగ్యం, శిశు,చిన్నపిల్లల ఆహార ఆచరణలపై 3 థీమ్‌ల ప్రకారం ప్రతి అంగన్వాడీ సెంటర్‌లలో పోషణ పక్షం కార్యక్రమాలు 23వ తేది వరకు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు శ్రీమంతాలు,పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం,కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పోషణ పక్షం పోస్టర్స్ రిలీజ్ చేశారు. పిల్లల బరువు,ఎత్తులు ప్రతినెల సెంటర్‌కి వచ్చి ఆహార పద్ధతులు మంచిగా పాటించిన ఇద్దరు తల్లులకు జిల్లా సంక్షేమ అధికారిని వాణిశ్రీ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శిశు అభివృద్ధి అధికారిణి నర్సింగారాణి, సెక్టార్ సూపర్వైజర్ మమత,జిల్లా పోషణ అభియాన్ కో



ఆర్డినేటర్ మధు,పంచాయతీ సెక్రెటరీ విక్రమ్,ప్రణీత,గ్రామ కో ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అలి,అంగన్వాడీ టీచర్స్ లలిత,లాల్‌భీ,హరిత,ఆశ కార్యకర్తలు,గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

# సిఎఎ అమలుపై భారత్ సురక్ష సమితి నాయకులు సంబరాలు

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**

సిఎఎ అమలులోకి వచ్చినందున భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పాకిస్తాన్, బంగ్లాదేశ్,ఆఫ్ఘనీస్తాన్ వంటి పొరుగు దేశాలలో హింసను ఎదుర్కొంటున్న కొన్ని మతాల ప్రజలకు పౌరసత్వం మంజూరు చేయడానికి మార్గం సుగమం చేస్తూ,పౌరసత్వ సవరణ చట్టం కోసం నిబంధనలను భారత ప్రభుత్వం నోటిపై చేయడంపై భారతీయులందరూ సంతోషం వ్యక్తం



చేశారు. 2015కి ముందు భారత్‌కు తరలివెళ్లిన శరణార్థులకు సంబంధించిన నోటిఫైడ్ నిబంధనలు పాకిస్తాని హిందువులందరికీ మంచివని కనేరియా ప్రశంసించారు. పాకిస్తానీ హిందువులు ఇప్పుడు ఓపెన్ ఎయిర్‌లో ఊపిరి పీల్చుకోగలుతున్నారంటూ సిఎఎకి మద్దతు ఇచ్చారు. నరేంద్రమోడీ,అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాద్యాక్షులు ఎసిఎస్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినాపెల్లి కాశీనాథం,నారేందుల శ్రీనివాస్,బాశెట్టి దుబ్బరాజం,ఒడ్డపల్లి మురళి,గదాసు భూమన్న,లక్ష్మరెడ్డి,సిరిపురం గంగారాం,తునికి అంజన్న,కొత్తకొండ బాలన్న, చందా రత్నాకర్,ఎడమల వెంకన్న, సంపత్‌రావు, గడ్డల సుగుణాకర్‌రావు,రాజేంధర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సీ ప్రకటించాలి : తపస్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాద్యాయులకు రావాల్సిన రిపోర్టు ఇచ్చి వేతన హెచ్చింపు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ తీర్మానించింది. మంగళవారం స్థానిక గీతా గ్రంథాలయంలో జరిపిన ఆ సంఘం జిల్లా కార్య నిర్వాహకవర్గ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు వేతన హెచ్చింపు చేసి డిఎలు ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాద్యాయుల బదిలీలు ప్రమోషన్ల ప్రక్రియ పూర్తిచేయాలని, 317 జీవోను పునసమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,రాష్ట్ర సహాధ్యాక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వొడ్నాల రాజశేఖర్,రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణరావు,రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్రప్రసాద్,గడ్డం మైపాల్‌రెడ్డి,జిల్లా మహిళా కన్వీనర్ కో కన్వీనర్ మేనేని నీలిమ, ఎం. శ్రావణి, జయం, భాగ్యలక్ష్మి, రమాదేవి, కొలువుల శ్రీనివాస్,రఘునందన్,రాజేందర్,రమేష్,రజనీకాంత్,శ్రీనివాస్‌రావు,జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



గొల్లపల్లికి బదిలీపై వచ్చిన తహశీల్దార్ జమీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ మాసారంభ శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ నాయకులు దూడ తిరుపతి మహారాజ్,మండల అధ్యక్షుడు బింగి అరుణ్‌నేత,హరికృష్ణ తదితరులు.

## హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో 62 మంది కాంగ్రెస్‌లో చేరిక

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో 62 మంది బిసి సంఘాల, పెన్షనర్స్, సీనియర్ సిటిజెన్స్ సంఘాల, ముస్లిం,క్రిస్టియన్ మైనార్టీ ప్రతినిధులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలోకి చేరగా కండువాలు కప్పి స్వాగతించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆత్మారాం ఫంక్షన్ హాల్‌లో జరిగిన చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిబిసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్,శ్రీరామ మందిరం మాజీ డైరెక్టర్ సింగం లత,టిబిసి జెఎసి జిల్లా ప్రదాన కార్యదర్శి ములస్తం శివప్రసాద్,మహిళా అధ్యక్షురాలు, మున్నూరుకాపు మహిళా,జిల్లా ప్రధాన కార్యదర్శి,గంగం జలజ,సీనియర్ సిటిజెన్స్ పట్టణ అధ్యక్షుడు పి. సతీష్‌రాజు,కోశాధికారి సింగం భాస్కర్,సామ సత్యంరావు,బుగ్గారం మండల అధ్యక్షుడు కండ్లే గంగాధర్,దుబ్బేశం, జగన్,పెన్షనర్స్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం,వి. ప్రకాశరావు,ఎండి యాకూబ్,ఎండి ఎక్బాల్,సయ్యద్ యూసుఫ్,నారాయణ, దేవేంధర్‌రావు, జనార్ధన్,హనుమండ్లు, క్రిష్టఫర్,సాల్మన్, మహిళా ప్రతినిధులు,తరువాయి కమల,బడుగు గంగమ్మమార్త,లక్ష్మి,అనసూయ,తదితర 62 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పోషకాహారంపై అవగాహన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జాతీయ పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జగిత్యాల పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత రాణి బాలికల బాల్యారంభ విద్యపై అవగాహన కల్పించడంతో పాటు పరిశుభ్రమైన ఆహార అలవాట్లు,పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ దాన్ని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వ్యక్తిగత పరిశుభ్రత,గుడ్ టచ్ బ్యాడ్ టచఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, కళావతి,అరుణ, భాగ్యలక్ష్మి, నీలవేణి,లక్ష్మి,మాధవి తదితరులు పాల్గొన్నారు.


# జగిత్యాల వార్త



జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం


## సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**



సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాటి ఆవశ్యకత మామిడిలో చీడపీడల నివారణ,ఉష్ణోగ్రతల వల్ల జరిగే పంట నష్టాల గురించి రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు గొల్లపల్లి రైతు వేదికలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయగా రైతులకు రైతు శిక్షణ కేంద్రం ఏడిఎ ప్రియదర్శిని రైతులకు దృశ్యశ్రవణ విధానం ద్వారా మామిడిలో పిందె రాలటం వాటి నివారణ అధిక ఉష్ణోగ్రత వల్ల వివిధ పంటలలో జరిగే నష్టాలు చీడ పీడలు వాటి నివారణ చర్యలు వరి,మొక్కజొన్న,వివిధ పంటలలో యాజమాన్య మెళుకువలను రైతులకు వివరించారు. వివిధ పంటలపై రైతులకు మామిడి తోటలపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ రాంచందర్,ఎఓ కరుణ,విస్తరణ అధికారులు రైతులు నల్ల రాజిరెడ్డి,చిరంజీవి, నర్సయ్య,సూర్య, రాంరెడ్డి, భూషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కార్యక్రమం

**ధర్మపురి,ప్రభాతవార్త :**



ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై ధర్మపురి మండల కేంద్రంలో గోదావరి తీరాన మంగళవారం ఎన్‌డిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీఆర్ ఇన్స్ట్రక్చర్ రవీంద్రకుమార్ ఆధ్వర్యంలో ఇట్టి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు,భూకంపాలు, వరదలు తదితర విపత్తులు ఎదురైనప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తూ విపత్తులు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవ హరించాలని సూచించారు. జిల్లాలోని పలు మండలాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విపత్తుల జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగి ఉంటే వాటి వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కృష్ణ చైతన్య,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు సంగనభట్ల సంతోషి,జక్కు పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే నిజమైన స్వాతంత్ర్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే నిజమైన స్వాతంత్ర్యమని పలువురు వక్తలు అభివర్ణించారు. వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వొద్ది శ్రీలత,న్యాయవాది భీమనాతిని ఉమాదేవి,రచయిత్రి కోటగిరి సంధ్యా రాణి, తదితరులు పాల్గొన్నారు. మహిళలు చదువుతోపాటు,ఆర్థిక స్వావ లంబనను సాధించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం పొందినట్లౌతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆత్మవిశ్వాసంతో కుటుంబాన్ని చక్కగా పోషించుకోగలుతారన్నారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ంద్రం ట్రైనర్ నక్క కవిత,కవోష్ణ,వర్షిని పాల్గొన్నారు.

# రైతాంగా అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**దేశానికి అన్నం పెట్టే రైతన్నకు అండగా నిలవడం అందరి బాధ్యత**

**రైతుబిడ్డగా నాలుగు దశాబ్దాలుగా మున్నూరుకాపులు ఆదరిస్తున్నారు.**

**మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రూ.20 లక్షలు కేటాయింపు**

**వ్యక్తిగతంగా రూ.1 లక్ష చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**జీవన్‌రెడ్డి వెంట నడుస్తామని మున్నూరుకాపుల హామీ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

రైతాంగ అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్ గ్రామంలోని జగిత్యాల రామాంజనేయ మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మంటపాన్ని మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సందర్శించారు.జగిత్యాల రామాంజనేయ స్వామి మున్నూరుకాపు సంక్షేమ సంఘం ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి మున్నూరుకాపు సంఘం నాయకుల విన్నపం మేరకు,నిధులు కేటాయిస్తారని హామీ ఇచ్చి,రూ.20 లక్షలు నిదులు కేటాయించారు. జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట్‌లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రూ.20 లక్షలు విలువైన ప్రొసిడింగ్స్ అందజేశారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కళ్యాణ మంటపం నిర్మాణం కోసం వ్యక్తిగతంగా రూ.1 లక్ష చెక్కు అందజేశారు.అనంతరం మున్నూరుకాపు నాయకులు మాట్లాడుతూ జీవన్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపితే జగిత్యాల నుండి ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్ వేస్తారని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి మద్దతు ఇవ్వడంతో పాటు గెలిపించుకుంటామని ముక్తకంఠంతో హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మున్నూరుకాపుల సమిష్టి ఐక్యత కోసం ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపట్టడాన్ని అభినందించారు.కళ్యాణ మంటపం నిర్మాణం పూర్తి చేసేందుకు ఎన్ని నిధులు అయిన మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ అందించినారని,రైతులకు మద్దతు ధర,కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల్లో ఆత్మ స్థైర్యం నింపారని అన్నారు.నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబాలు అండగా తనకు రాజకీయంగా అండగా నిలిచాయని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో అధ్యక్షులు బండారి రాజ్‌కుమార్,ఉపాధ్యాక్షులు దీటి అంజయ్యపటేల్,సిరిపురం రాజేశం,కోశాధికారి అంగలి రాజన్న,ములాసపు రాజన్న,బారతపు లింగారెడ్డి,ముస్కె శ్రీనివాస్,మాసం రమేష్,రాష్ట్ర నాయకులు వొడ్నాల రాజశేఖర్,చిట్ల అంజన్న,పుప్పాల అశోక్,అడ్వకేట్స్ గోవిందుల రాజన్న, రాచకొండ రామన్న,కొలగాని మధు సూదన్, చీటి లక్ష్మినారాయణ,చెవుల గంగన్న, చిట్ల రవీంధర్,జంగిలి రవి,ఆకుల నాగరాజు,గంధం రెడ్డి,బొల్లోజి అరుణ్‌కుమార్,ముద్దం నాగరాజు,గంగం స్వామి, జంగిలి చంద్రమౌలి,కూసరి మల్లయ్య,శీలం రమణ,జంగిలి రాజమౌలి, పుప్పాల గంగాధర్,ముద్దం రాజిరెడ్డి,ములాసపు మల్లేశం,పిట్ట రాజన్న,సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలి

**కుల వృత్తులను ప్రోత్సహించాలి**

**కార్పొరేషన్ పునరుద్దరణకు కృషి చేస్తా**

**నిధులు కేటాయించి కుల వృత్తులను ఆదుకుంటాం**

**అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధనకు అండగా నిలుస్తా**

**విశ్వకర్మ జిల్లా ఆత్మీయ మహాసభలో జీవన్‌రెడ్డికి భరోసా**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

దేశంలో పారిశ్రామిక రంగ అభివృద్దితో పాటు,కొవ్వొత్తులను ప్రోత్సహిస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో జగిత్యాల జిల్లా విశ్వకర్మ కుల బాందువుల ఆత్మీయ మహాసభ నిర్వహించారు.ముఖ్య అతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఏర్పాటు చేసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి పునరుద్దరించేలా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవ చూపాలని విన్నవించారు.కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్దాంత కర్త ప్రొ.జయశంకర్ స్వగ్రామాన్ని రెవెన్యూ గ్రామం చేయాలని పదేళ్లు వేచి చూసిన గత ప్రభుత్వం స్పందించలేదు అని అన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి మొట్టమొదటి సంతకంతో అక్కంపేట గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేశారు.రాబోయే ఎన్నికల్లో జీవన్‌రెడ్డి వెంట ఉంటామని ముక్తకంఠంతో హామీ ఇచ్చారు.అకాల మరణం చెందిన విశ్వకర్మల కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థికసాయం అందించాలని కోరారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది విశ్వకర్మలు,



వడ్రంగి,కమ్మరులు,వ్యవసాయానికి ఆధారం, .దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో కుల వృత్తులు అంతరించి పోతున్నాయన్నారు.జీవోఎంఎస్ 85 పునరుద్దరణకు సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెల్తానని హామీ ఇచ్చారు.పరికరాల కొనుగోలు కోసం రూ.5 లక్షలు అందించేలా కృషిచేస్తానని అన్నారు.వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణం కోసం సహకారం అందించాను అని గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజల హక్కుల సాధనకు అండగా నిలుస్తానన్నారు.కార్యక్రమంలో మదన్‌మో హన్, లోల్ కోట వెంకటచారి ,కృష్ణమాచారి, టివి సత్యం,టివి సూర్యం,లహరి,వెంకటరమణలు ఉన్నారు.

# నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండలం గుంజపడుగు బేడ బుడగ జంగాల కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని నీళ్లులేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు తెలుపగానే వెంటనే స్పందించి బోర్ మిషన్ పంపించి నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్‌కు గుంజపడుగు గ్రామ ప్రజలు,బేడ బుడగ జంగాల కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

ఇబ్రహింపట్నం, మల్లాపూర్

## హైదరాబాద్ కు భారీగా తరలిన ఉద్యమకారులు



**ఒదెల, ప్రభాత వార్త:**

పెద్దపల్లి జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ భారీ ఎత్తున ఉద్యమకారులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంత్సరాలు ఉద్యమం చేశామని, రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయని, ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తామని తెలిపారు. మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ ఇస్తామని చెప్పడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వానికి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞత సభలో కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో చాలా మంది పేద, మధ్య తరగతి ఉద్యమకారులున్నారని, రాష్ట్రం కోసం ఎన్నో దినములు వేచి చూసామని, చాలా ఆర్థికంగా నష్టపోయామని, కనీసం ఇప్పుడైనా సిఎం తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్‌లో పోషణ పక్వాడా

**తిమ్మాపూర్,ప్రబాత వార్త:**

తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో పోషణ పక్షోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ రూరల్ సీడిపిఓ కే.సబితా హాజరైమాట్లాడుతూ గర్బవతులకు ,బాలింతలకు,తల్లులకు కార్యక్రమంలో బాగంగా ఆరోగ్య శిబిరం నిర్వహించి ఎనిమియా పరీక్షలు నిర్వహించామని, ప్రీ స్కూల్ కార్యక్రమాల గురించి వాటి యొక్క ప్రాముఖ్యత, సెలబస్ ప్రకారం ఏ విధంగా చెప్పాలని,చిన్న పిల్లల పెరుగుదల గురించి అందులో భాగంగా మొదటి వెయ్యి రోజులప్రాధాన్యత గురించి త వయస్సులో ఎలాంటి ఆహారం తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో సీడిపిఓ అరవింద,సూపర్‌వైజర్ శ్రీలత,పంచాయతీ కార్యదర్శి మహెందర్ రావు ,తల్లులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో జన్మదిన వేడుకలు

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు కర్ణ భత్తుల మనోహార్ కమార్తె స్నికిత జన్మదిన వేడుకలు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లల మద్య కేకు కోసీ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు పండ్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా మనోహార్ మాట్లాడుతూ పిల్లల మద్యలో మా పాపా స్నికిత జన్మదిన వేడుకలు జరుపడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాద్యాయురాలు స్వరూప,వెంకటేష్, శ్రీధర్ రెడ్డి,పోచవ్వ తదితరులుపాల్గోన్నారు.

# ఆత్మకూరు(ఎస్) మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని

ఆత్మకూరు(ఎస్),12మార్చి,(ప్రభాతవార్త):

ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆత్మకూరు(ఎస్) తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ(ఎంఎల్),న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేసి వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్),న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కునుకుంట్ల సైదులు పాల్గొని రైతులు ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట చేతికి వచ్చే ముందు రైతే రాజు అన్న ప్రభుత్వాలు రైతులను విస్మరించారన్నారు.ఆత్మకూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని,నీరు లేక ఎండిపోయిన పొలాలకు ఎకరానికి నష్ట పరిహారం 30వేల రూపాయలు చెల్లించాలని,ఎస్సారెస్పీ నీటిని చివరి ఆయకట్టు వరకు అందులా చెరువులు,కుంటలు నింపాలని,రైతులను ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని,రైతు పండించిన పంటకు క్వింటాకు 500 బోనస్ ఇవ్వాలని,రైతుబంధు ఇవ్వాలని,రైతాంగానికి 2లక్షల రుణమాఫీ చేయాలని,రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించాలని,మార్కెట్‌లో రైతాంగాన్ని మోసం చేస్తున్న




దళారులను అరికట్టాలని,ఉపాధిహామీ కూలీలకు 200 రోజులు ఉపాధిహామీ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు పోరండ్ల దశరథ,మండల నాయకులు దేగల వెంకట కృష్ణ,కొండేటి సంజీవరెడ్డి,అరుణోదయ జిల్లా నాయకులు బోల్లే వెంకన్న, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సామా నర్సి రెడ్డి,,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్లనర్సక్క,సీతారాంరెడ్డి,మాచిరెడ్డి, వీరారెడ్డి,సుదగాని వెంకన్న,బోయిని నాగయ్య,తాళ్లపల్లి లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# త్రికుటేశ్వర ఆలయం హుండీ లెక్కింపు

## ..ఆలయానికి రూ.48,300ఆదాయం

పెన్‌పహాడ్,12మార్చి,(ప్రభాతవార్త):

మండలంలోని నాగులపహాడ్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ త్రికుటేశ్వరాలయం వద్ద మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ఈ నెల 7నుండి 11 వరకు నిర్వహించిన జాతర ఉత్సవాల్లో ఆలయానికి భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు.ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ కమిటీ ఛైర్మన్ సంకరమద్ది రాఘవరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రూ.13వేలు కళ్యాణం కట్నాలు,దర్శనం కానుకలు రూ.14వేలు,అభిషేక టికెట్ల ఆదాయం రూ.21,300 వచ్చిందని,కాగా మొత్తం ఆదాయం రూ.48,300 నమోదయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండ భిక్షం, కోశాధికారి సంకరమద్ది దామోదర్‌రెడ్డి,సంకరమద్ది వెంకట్‌రెడ్డి,నారాయణ పుల్లారెడ్డి, సంకరమద్ది నారాయణరెడ్డి, సంకరమద్ది మోహన్‌రెడ్డి, నారాయణ పాపిరెడ్డి,నారాయణ కళింగరెడ్డి,నారాయణ నర్సి రెడ్డి,రావిరాల జానకి రాములు,మీసాల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.



# సమీకృత వ్యవసాయంతో అధిక ఫల సహాయం

## ఏడిఏ సందీప్

త్రిపురారం,12మార్చి,(ప్రభాతవార్త):

రైతులు లాభసాటి వ్యవసాయం చేసేందుకుగాను సమీకృత వ్యవసాయాన్ని చేపట్టి అధిక ఫల సాయం పొందాలని హాలియా వ్యవసాయ సబ్‌డివిజన్ వ్యవసాయ ఇంచార్జ్ సహాయ సంచాలకులు సందీప్ అన్నారు.మంగళవారం స్థానిక రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్న దృశ్య,శ్రవణ విధానంలో పాల్గొన్న రైతులకు పలు సూచనలు చేశారు. సబ్ డివిజన్ పరిధిలో త్రిపురారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకొని తక్కువ కాలంలో పంట చేతికొచ్చే వంగడాలను ఎంపిక చేసుకోవడంతోపాటు పంట మార్పిడి విధానం ద్వారా సేంద్రీయ సాగుకు మొగ్గు చూపాలన్నారు. రైతులు పంట సాగులో నూతన యాజమాన్య పద్ధతులను పాటించేందుకు ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు,నిపుణులు,వ్యవసాయ అధికారులు అందించే పలు సూచనలు, సలహాలు పాటించాలన్నారు.ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం



చేసుకోవాలన్నారు.ఉద్యానవన పంటల సాగులో భాగంగా మామిడి సాగులో పూతరాలేదానిపై సంబంధింత అధికారులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న విషయాలను పలువురు రైతులతో పంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి పార్వతి చౌహాన్,ఉద్యానవన శాఖ అధికారి మురళి, ఏఈవోలు ఎల్.స్వాతి,నాగరాజు, స్వాతి, రైతులు,తదితరులు ఉన్నారు.

# చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాలి

## .ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం

త్రిపురారం,12మార్చి,(ప్రభాతవార్త):

గర్భిణీ స్త్రీలు,బాలింతలు,చిన్నారుల్లో రక్తహీనత సమస్య నివారణ కొరకు చిరు ధాన్యాలతో కూడిన ఆహార పదార్థాల వినియోగాన్ని పెంచాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం అన్నారు.పోషణ్ పక్వాడ కార్యక్రమాలలో భాగంగా నిర్వహిస్తున్న పోషణ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉత్తమ పర్యవేక్షకురాలిగా ఫరీదాబేగం:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దామరచెర్ల ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న అంగన్వాడీ సూపర్వైజర్ షేక్ ఫరీదాబేగం ఉత్తమ పర్యవేక్షకురాలిగా ఎంపికైన సందర్భంగా మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెను పలువురు అంగన్వాడీ టీచర్లు,సహాయకులు ఘనంగా సన్మానించారు.



# రాజన్న సిరిసిల్ల వార్త



సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట

## నేత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



నేత కార్మికుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మహత్య చేసుకున్న తడుక శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సిఐటియు నాయకులు ముషం రమేష్ అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో సిఐటియు, ఆసాముల సంఘల నాయకులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిరిసిల్లను ఉరిశాలగా మరకుండా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కార్మికులకు ప్రభుత్వ ఆర్డర్లు అందించాలని,పని కల్పించాలని అన్నారు. తడుక శ్రీనివాస్ కుటుంబాన్నికి 10లక్షల ఆర్థిక సహాయం అందించాలని అన్నారు. సిరిసిల్ల పవర్‌లూం కార్మికులకు ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పించాలని అన్నారు. ఈ ధర్నాలో కార్మికుల నాయకులు ఆసాములు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్లను అప్పగించిన సిఐ నాగార్జున

మిర్యాలగూడ, మార్చి 12 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మొబైల్‌ఫోన్లు పోగొట్టుకున్న 4గురు బాధితులకు సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సిఇఐఆర్) పోర్టల్‌ను ఉపయోగించి పోగొట్టుకున్న, దొంగిలించబడిన మొబైల్‌ఫోన్లను గుర్తించి మంగళవారం వాటిని నిజమైన యాజమానులకు మిర్యాలగూడ టూటౌన్ సిఐ నాగార్జున అందజేశారు. ఈ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసిన కానిస్టేబుల్ రామకృష్ణను సిఐ అభినందించారు. అయన వెంట ఎస్ఐ కృష్ణయ్యలున్నారు.

## బీజేపీ విజయసంకల్ప యాత్రకు బయలుదేరిన మండల బీజేపీ శ్రేణులు

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త):

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి ఎల్‌బీ స్టేడియంకుఆత్మకూరు మండల బీజేపీ శ్రేణులు బయలుదేరారు. వీరిలో ఆత్మకూరు మండల నాయకులు, మండలఅధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బలా ఇంద్రారెడ్డి, రిటైర్ ఎసీపీ బొట్టు కృష్ణ, బండారి సత్యనారాయణ, మండల నాయకులు తవిటి రాంరెడ్డి, శ్రీహరి, సాయిరెడ్డి చంద్రారెడ్డి, బబ్బురి శివలింగం, రాఘవేందర్ రెడ్డి, యాస వెంకటరెడ్డి, నర్సింహా, ఆకుల సత్తయ్య, లోడే వెంకటయ్య, సురేష్, విజయ్, సహదేవ్, సారగాండ్ల బాలనర్సింహా, గద్దం స్వామి, రాగటి సురేష్, పల్లపు విజయ్, అశ్రాఫ్, గజ్జెల్లి మధు, పైల్లా ప్రశాంత్, లోడి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌస్ నగర్‌లో మేకల దొంగతనం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):

భువనగిరి మండల పరిధిలోని గౌస్ నగర్ గ్రామ శివారులోని బోడ పట్ల కృష్ణారెడ్డి బావి వద్ద సోమవారం రాత్రి రెండు మేకలు ఎత్తుకెళ్లారు. మంగళవారం ఉదయం మందలో రెండు మేకల కనిపించకపోవడంతో రైతు సీసీ పుటేజి గమనించగా ఇద్దరు దుండగులు వచ్చి రెండు మేకలను ఎత్తుకెళ్లినట్లు గుర్తించి రైతు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. గతంలో కూడా ౨ తీవ్ర ఆందోళనలు చెందుతున్నారని స్థానికులు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన అధికారులు





- హైకోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చివేసిన వైనం
- మంథనిలో సంచలనం రేపిన అక్రమకట్టడాల కూల్చివేత

**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ, మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేసిన అక్రమ కట్టడాలను హైకోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం మున్సిపల్, రెవెన్యూ, ఫైర్, పోలీసు అధికారుల సమక్షంలో కూల్చివేశారు. మంథని మున్సిపల్ పరిధిలోని తమ్మిచెరువుకట్ట వీధిలోని రెడ్డి సంక్షేమ సంఘం భవనానికి ఏలాంటి అనుమతులు లేకుండా రెండంతస్థుల భవనం నిర్మాణం చేశారని గతంలో కొంతమంది మున్సిపాలిటిలో ఫిర్యాదు చేసినా ఏలాంటి స్పందన లేకపోవటంతో ఫిర్యాదు దారుడు హైకోర్టును ఆశ్రయించారు. అదేవిధంగా పట్టణంలోని మార్కెట్‌లో ఉన్న ఒక భవనం సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారని మున్సిపాలిటికి వెళ్లే దారిలో మరో భవన యజమాని సెట్‌బ్యాక్ లేకుండా ముందుకు వచ్చాడని, రాఘవులు నగర్‌లో మరో భవన యజమాని సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణం చేశాడని, అదేవిధంగా మార్కెట్ యార్డు ఎదురుగా మూడంతస్థుల భవనం పూర్తిస్థాయిలో అనుమతులు లేకుండా నిర్మాణం చేశాడని సెట్‌బ్యాక్ లేదని వీటికి అధికారులు జెసిబితో పాక్షికంగా కూలి ్చవేశారు. కాగా ఇంటి యజమానులు నిబంధనల మేరకు తాము సెట్‌బ్యాక్ తీసుకుంటామని లిఖితిపూర్వకంగా రాసి ఇవ్వటంతో అధికారులు వెనక్కి తగ్గారు. ఇదిలా ఉండగా మంథని రెడ్డి సంక్షేమ సంఘం భవనానికి ఏలాంటి అనుమతులు లేకుండా పూర్తిగా రెవెన్యూ, మున్సిపల్ స్థలాల్లో నిర్మాణం చేశారని దీనిని మున్సిపాలిటి స్వాధీనం చేసుకోవాలని హైకోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు రెడ్డి సంక్షేమ భవనాన్ని సీజ్‌చేసి స్వాధీనం చేసుకున్నారు.

**హైకోర్టు ఉత్తర్వుల మేరకు అక్రమకట్టడాలను తొలగించాం**
**- మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున స్వామి**

మంథని మున్సిపాలిటిలో మున్సిపల్ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేసిన భవనాలను కూల్చివేయాలని హైకోర్టు నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు తాము అక్రమకట్టడాలను కూల్చివేశామని ఇంటి యజమానుల విన ్నపం మేరకు వారు అక్రమ కట్టడాన్ని తొలగించుకుంటామని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వటంతో వారికి అవకాశం కల్పించామన్నారు. మంథని మున్సిపల్‌లో మరి కొన్ని అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిపైన కూడ త్వరలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు డిప్యూటి తాహసీల్దార్, ఫైర్ ఆఫీసర్, టిపివో, ఎఇ ఆర్‌అండ్‌బి, ఎస్సైలతో కలిసి ఈ అక్రమ కట్టడాలను తొలగించటం జరిగిందని ఆయన తెలిపారు.

**నిర్మాణం సమయంలో డబ్బులు తీసుకున్నారు: బాధితుల ఆరోపణ**

తాము భవనం నిర్మాణం చేసుకునే సమయంలో అన్ని సక్రమంగా ఉన్నాయని గత మున్సిపల్ చైర్‌పర్సన్ ఉన్న సమయంలో కొంతమంది కౌన్సిలర్లు తమ వద్ద నుండి లక్షల్లో డబ్బులు తీసుకున్నారని తమ భవనాలకు ఏం కాకుండా చూస్తామని చెప్పారని ఇప్పుడు మా భవనాలను అధికారులు కూల్చివేస్తున్నారని భాధితులు వాపోతున్నారు. తమ వద్ద ఇంటి నిర్మాణం సమయంలో డబ్బులు తీసుకున్న కౌన్సిలర్లు తమ డబ్బులను తిరిగి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాగా ఈ అక్రమ కట్టడాల కూల్చివేత

# పెద్దపల్లి భాజాపా తెరపై గోమాస శ్రీనివాస్

- గతంలో పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం
- మంచిర్యాల జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన నేతకాని సామాజిక వర్గం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం (ఎస్సీ-రిజర్వుడు) నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ తెరపైకి వచ్చారు. దాదాపు రెండు దశాబ్దాల కాలం నుంచి పెద్దపల్లి పార్లమెంట్ రాజకీయాలలో కీలక పాత్ర వహిస్తున్న గోమాస శ్రీనివాస్ 2009వ సంవత్సరంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అప్పుడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమం తీవ్రంగా ఉన్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బలమైన పోటీ ఇచ్చారు. దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ చరిత్ర కలిగిన గోమాస శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో కీలక స్థాయిలో రాష్ట్ర స్థాయి నాయకత్వంలో ఉన్నప్పటికీ గత రెండు మూడు రోజుల క్రితం బిజెపి గూటికి చేరి, కాషాయ రంగు కండువా కప్పుకొని పార్టీ సభ్యత్వం పొందినట్లు తెలుస్తుంది. పెద్దపల్లి పార్లమెంట్ ప్రాంతంలో స్థానిక నాయకులుగా గుర్తింపు పొందిన గోమాస శ్రీనివాస్‌కు రాజకీయంగా ఉన్న బలాబలాలను పరిశీలించి, ఆయన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా సమర్థవంతమైన వ్యక్తిగా భాజాపా భావించినట్లు సమాచారం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తున్న 2009లో పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి చేసిన కాక రాజకీయ వారుసుడు డాక్టర్ వివేక్ చేతిలో ఓడిపోయాడు. అయినప్పటికీ వివేక్ 34శాతం ఓట్లు సాధించి 3.13లక్షల ఓట్లు సాధించగా, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్ 2.64లక్షల ఓట్లు సాధించి దాదాపు 30శాతం ఓట్లు సాధించి తన ప్రత్యేకతను చాటి బలమైన అభ్యర్థిగా పోటీ ఇచ్చినట్లు పెద్దపల్లి పార్లమెంట్ చరిత్రలో ఆయనొక రికార్డు సృష్టించాడు. పెద్దపల్లి పార్లమెంట్ రాజకీయాలలో అప్పటికి రెండు దశాబ్దాల చరిత్ర కలిగిన రాజకీయ కురువృద్ధులు కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామికి పోటీ ఇచ్చారు. అయితే ఆ తరువాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రాతినిధ్యం కావాలని జాతీయ స్థాయిలో రాజకీయ లాబీయింగ్ చేసినప్పటికీ జి.వెంకటస్వామి లాంటి ఎఐసిసి సభ్యుల ముందు టికెట్ సాధించలేకపోయారు. అయితే ఇప్పటి రాజకీయ పరిస్థితులలో కేంద్రంలో రెండు పర్యాయాలు సుస్థిర పరిపాలన అందిస్తూ నరేంద్ర మోడీ అంటే భారతీయులలో ఒక మార్క్ సాధించి విజయం వైపు పయనిస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈ సారి తప్పక విజయం సాధిస్తారని పలువురు సీనియర్ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. గోమాస శ్రీనివాస్ అంటే పార్లమెంట్ రాజకీయాలలో ఒక ప్రముఖ నాయకులుగా ఉండటంతోపాటు ప్రజలలో కూడా పరిచయం ఉన్న నాయకునిగాకూడా గుర్తింపు పొందిన గోమాస శ్రీనివాస్‌ను ఈసారి విజయం వరిస్తుందని ఆశిస్తున్నారు. దేశ వ్యాప్తంగా కూడా భాజాపా వర్సెస్ కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగే ఈ పోరాటంలో గెలుపు, ఓటమిలపై ప్రజలలో అత్యంత ఆసక్తి కలిగిస్తుంది. గోమాస శ్రీనివాస్ చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గంలోని ఒక కూ గ్రామంలో రాజయ్య మల్లు బాయిల దంపతులకు 1969లో జన్మించారు. రాజనీతి శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేసిన శ్రీనివాస్ వ్యాపార నిమిత్తం నాగ్‌పూర్, హైదరాబాద్, మంచిర్యాల నివాస గృహం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

# ప్రజల అండతో పార్లమెంట్‌లో అడుగు పెడతా

- ప్రజల సమస్యలపై గర్జిస్తా - పదవి, హోదా శాశ్వతం కాదు
- ప్రజా సేవా ప్రధానం - అభివృద్ధే నా ప్రధాన ఎజెండా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి
- కాంగ్రెస్‌లో చేరిన మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయ్,బిఆర్ఎస్,బిజెపి నాయకులు
- కుల సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు,విశ్రాంత ఉద్యోగులు
- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజల అండతో పార్లమెంట్‌లో అడుగుపెట్టి ప్రజా సమస్యలపై గర్జిస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆత్మరామ్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్,బిఆర్ఎస్ నాయకులు దేశాయ్,కుల సంఘాల నాయకులు,తెలంగాణ ఉద్యమకారులు, సుమారు 1000 మంది బిఆర్ఎస్,బిజెపి నాయకులు, మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో న్యాయవాది సతీష్‌రాజు, నాగుల కిషన్‌గౌడ్,హరి అశోక్‌కుమార్,పడాల శ్రీనివాస్,రాగుల జ్యోతి పర్శారామ్, ఎలుగందుల రవి,పుల్లూరి సత్యనారాయణ, సింగం గంగాధర్,ఎండి యాకూబ్, గంగం జలజ,ఆకుల జ్యోతి,గాజుల ప్రతాప్‌గౌడ్, మతీన్, సత్యనారాయణ, జెడి సిరిపురం జితేంధర్,గుమ్మల అంజయ్య, శంకర్, సింగం భాస్కర్, లత, తీప్పారపు హన్మండ్లు, బుర్ల అంజన్న,బాబా,కాళోజి సత్యం, ఇక్బాల్, శ్రీనివాస్, కుల సంఘాల నాయకులు కాంగ్రెస్‌లో చేరగా,దేశాయ్‌తో పాటు కాంగ్రెస్‌లో చేరిన నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.

**బిఆర్ఎస్‌లో ఎంతో పనిచేశాం గుర్తింపు లేదు....** ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పనిచేసినా పార్టీలో గుర్తింపు లేదు,విసిగి వేసారి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి,కాంగ్రెస్‌లో చేరానని మున్సిపల్ మాజీ చైర్మన్ దేశాయ్ అన్నారు.జీవన్‌రెడ్డి వెంట ఉండి,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వం ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు వేతనాలు సకాలంలో చెల్లించలేదు.ఏనాడు గత సిఎం కెసిఆర్ ఉద్యోగులను పిలువలేదు అన్నారని గతప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేశారు.సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగులకు సకాలంలో వేతనాలు ఇవ్వడంతో పాటు,ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని సంతృప్తి వ్యక్తం చేశారు.మున్నూరుకాపు ఫంక్షన్‌హాల్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేశారని,వ్యక్తిగతంగా రూ.1 లక్ష అందించారని కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయాలు అతీతంగా అండగా నిలిచి,పార్లమెంట్ ఎంపిగా గెలిపిస్తామని అన్నారు. జగిత్యాల అభివృద్ధికోసం ప్రజలు జీవన్‌రెడ్డికి అండగా నిలువాలని కోరారు.కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలు వరకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు.మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ జీవన్‌రెడ్డి గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఉద్యమకారులకు సోనియా గాంధీ ఇవ్వడంతో తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది.నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం సేవ చేస్తున్న జీవన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు అందరూ పాటు పడాలన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్,కుల సంఘాల నాయకులు, ఉదమ్యకారులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్‌లో చేరడానికి ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. బలహీన వర్గాలకు కేటాయించిన స్థానం వారికే కేటాయించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి భర్తీ కోసం కృషి చేశానన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో అంగడి చిట్టీ రద్దు చేసింది కేవలం జగిత్యాల మున్సిపాలిటీ మాత్రమేనన్నారు.చిరు వ్యాపారులకు 20 ఏళ్లలో లక్ష ఆదాయం ఆదా చేశామని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత అభివృద్ధి కొరకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కృషి చేసినప్పటికీ స్వయం ప్రతిపత్తి కోసం,నీళ్లు నిధుల,నియామకాల కోసం ప్రజలు ఉద్యమించారన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదన్నారు.సిలిండర్ 400 ఉన్న నేడు 1100 పెంచి,బిజెపి ఆడ బిడ్డల కన్నీరుకు కారణమయిందన్నారు. పెట్రోల్,డిజీల్ ధరల పెరుగుదల బిజెపి పాలన కారణమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సిలిండర్ కేవలం రూ.500లకే అందిస్తున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.జగిత్యాల పట్టణంలో 2008లో 4000 ఇండ్లు మంజూరుచేసి భూమి సేకరించామని అన్నారు. 100 గజాల స్థలంలో వారసత్వ హక్కుగా ఇల్లు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్లలో మౌలిక వసతులు కల్పించకుండా ఎన్నికల ముందు ఆదరా బాదరాగా ప్రారంభించారు. దేశ సమగ్రత కోసం ప్రాణ త్యాగం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు.దేశ ఐక్యత కోసం ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించిందన్నారు.అటల్ బిహారీ వాజిపేయి ఇందిరా గాంధీని కాళికా దేవిగా,ఉక్కు మహిళగా అభివర్ణించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో సీనియర్ నాయకుడిగా ప్రజల సంక్షేమం కోసం పనిచేశానని అన్నారు.చివరి శ్వాస వరకు ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. డిల్లీ కోటపై జెండా ఎగురవేస్తా,ప్రజల వాణి పార్లమెంట్‌లో వినిపిస్తా,జగిత్యాల అభివృద్ధి నా బాధ్యత అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,నాయకులు బండ శంకర్,కొత్త మోహన్,కల్లెపల్లి దుర్గయ్య,కమటాల శ్రీనివాస్,పుప్పాల అశోక్,పిప్పరి అనిత,ఎలుగెటి నర్సయ్య,నేహాల్,కమాల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి: ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :** పదిసంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అన్ని వ్యవస్థలను నష్టాల్లో కూరుకుఓయేలా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో కొన్ని సమస్యలను అధిగమించి అభివృద్ధిని చేస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి గ్రామపంచాయతీ వరకు రెండు కోట్ల డిఎంఎల్‌టి నిధులతో చేపట్టనున్న డబుల్ రోడ్డు నిర్మాణానికి 10 లక్షల ఎంఇజెన్‌ఆర్‌ఇజిఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. నర్సాపూర్ నుండి ర్యాకేల్‌దేవ్‌పల్లి వరకు రెండు కోట్ల డిఎంఎల్‌టి నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నానన్నారు.ర్యాకేల్‌దేవ్‌పల్లి గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల నిధులతో బీటీ రోడ్డును వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజన్నసయ్య, ఎంపీడీవో భాస్కరరావు,ఎంపీటీసీ కొత్తిరెడ్డి ప్రేమలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,కాంగ్రెస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు,సింగిల్‌విండో మాజీ చైర్మన్ నరహరి సుధాకర్‌రెడ్డి, వంగ అజయ్, వెంకటేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిగౌడ్, అమ్ముల రాయమల్లులతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తిమ్మాపూర్, కరీంనగర్ సహకారంతో మంగళవారం ఇంటెన్సివ్ ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రాజెక్టు డైరెక్టర్ మెప్మా రవీందర్ హాజరై మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని, అలాగే అర్హత కలిగిన ప్రతి ఒక్కరు కూడా తమ యొక్క ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యత గూర్చి వారికి తెలియజేయడమైంది. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి ఎం.వెంకట రాంబాబు, నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటెల మధు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్, కళాశాల లెక్చరర్ నెహ్రూ,




యోగేందర్, వాలంటీర్ ఎన్.సాయిచరణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పాండ్రాల కనక రాజేశం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికి చెందిన పాండ్రాల కనక రాజేశం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేస్తున్న సేవలను పార్టీ గుర్తించి కనక రాజేశంకు నూతన బాధ్యతలు అప్పగించినట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు రవీంద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, పెంచాల రాజయ్య, కనకం కుమార్, వీరెట్టి మొగిలి, మండల నాయకులకు కనక రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్యాంగుల ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో మండల దివ్యాంగుల అధ్యక్షురాలు గడ్డం స్వరూప, శాతరాజు తిరుపతి ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ మహిళ దినోత్సవాన్ని కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకం కొమురయ్య, సంపత్, స్వరూప, కనకం అశోక్, కవిత, విజయ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ హుస్నాబాద్ బ్రాంచీలో బిగ్ బిజినెస్ డే పోస్టర్ రిలీజ్

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** కుటుంబంలో ఉండే ప్రతి ఒక్కరి అవసరాలకు అనుగుణంగా ఈ ఏడాది మరిన్ని నూతన పాలసీలను లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసీ అందిస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగుస్తున్న సందర్భంగా బుధవారం రోజున జరిగే బిగ్ బిజినెస్ డేను ఉద్యోగులు, ఏజెంట్లు, వికాసాధికారులు విజయవంతం చేయాలని, అత్యధిక సంఖ్యలో నూతన పాలసీల సేకరణ చేయాలని బ్రాంచీ మేనేజర్ కే రవీందర్ కోరారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున బ్రాంచీలో బిగ్ బిజినెస్ డేకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన పాలసీల సేకరణ నిమిత్తం నిర్వహించే ఈ బిగ్ బిజినెస్ డేను విజయవంతం చేయాలని హుస్నాబాద్ బ్రాంచీ ఐసీఈయూ యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీఈయూ హుస్నాబాద్ యూనిట్ సెక్రటరీ పి సదాశివరెడ్డి, క్లాస్ వన్ సెక్రటరీ బి రవీందర్, క్లాస్ టూ ప్రెసిడెంట్ ఏ భాస్కర్, లియాఫీ ప్రెసిడెంట్ పి బాపురావు, కార్యదర్శి వి వీరస్వామి, కోశాధికారి జి కొమురెల్లి, ఏజెంట్లు పాల్గొన్నారు.



## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు
# అధికార యంత్రాంగం సిద్ధం కావాలి

**ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి**

**పార్లమెంట్ ఎన్నికలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్**




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్వీప్ కార్యక్రమాల నిర్వహణ ,పెండింగ్ ఓటరు ధరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్లు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో వికాస్‌రాజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారు చేసుకోవాలని ఓటరు జాబితా సవరణ,పోలింగ్ కేంద్రాలు,కౌంటింగ్ ఏర్పాట్లు,ఈవిఎం యంత్రాలు,నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ,మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు.ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలుచేయాలని దానికి తగిన విధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.రాబోయే ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేర పోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని,ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందాల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు.ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని,దీనికోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ధరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఇంటి వద్ద ఓటు హక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు దివాకర్,రాంబాబు,స్వీప్ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ,కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్,సంబంధిత తహశీల్దార్లు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ గేమ్స్ బారిన పడొద్దని విద్యార్థులకు అవగాహన

**- స్కూల్ జోన్ ట్రాఫిక్ సైన్ బోర్డును ప్రారంభించిన ఎస్సై**




**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం హైస్కూల్‌లో మంగళవారం రోజున విద్యార్థులకు సైబర్ క్రేమ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్సై బండి రాజేష్ పాల్గొన్నారు. వీరు విద్యార్థులను ఉద్దేశించి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మొబైల్ వాడకం తగ్గించాలని ముఖ్యంగా ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలు కావద్దని, సైబర్ క్రేమ్‌ల గురించి అవగాహన కలిగి ఉండాలని, లోన్ ఆప్స్‌ల పట్ల జాగ్రత్త వహిస్తూ మీ తల్లిదండ్రులను కూడా నిరంతరం అప్రమత్తంగా ఉంచాల్సిన బాధ్యత కూడా మీపైన ఉన్నదని అన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైందని, ఈ దశలో మంచి లక్షణాలు అలవర్చుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ నెల 18వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు చక్కటి ప్రణాళికతో చదవాలని, పరీక్షలంటే భయం వీడి ర్యాంకు సాధించడం కోసం నిత్యం శ్రమించాలని విద్యార్థులకు సూచించి ఆల్‌దబెస్ట్ చెప్పారు. అనంతరం పాఠశాల ఆవరణం ముందు విద్యార్థుల రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన స్కూల్ జోన్ ట్రాఫిక్ సైన్ బోర్డును ఎస్సై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ కంది సంధ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ - మండల సర్వ సభ్య సమావేశం**



**కోరుట్ల, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా పరిష్కారానికి కృషి చేస్తామని, సమస్యల పరిష్కారంలో ఎంపీటీసీలు, అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ అన్నారు. మండల కేం ద్రంలోని మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌లు పదవీకాలం ముగిసినందున ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. రానున్న వేసవిలో తాగునీటి, సానిటేషన్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నెల 24వరకు ఎస్సారెస్పీ నీళ్లు సరఫరా చేయబడుతాయని, 25వ తేది నుండి ఎస్సారెస్పీ నీటి సరఫరా నిలిపివేయబడుతుందని రైతులు ఎస్సారెస్పీ నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పైడిమడుగు, జోగిన్‌పల్లి గ్రామాలో ్ల వెటర్నరీ డాక్టర్ అందుబాటులో ఉండాలనా ్నరు. 10వ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు రవాణా ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గృహజ్యోతి పథకం దరఖాస్తు చేసుకోవడానికి ప్రతి గ్రామంలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎమె ్మల్యే దృష్టికి పలువురు ఎంపీటీసీలు తీసుకెళ్లగా అధికారులను ఆదేశించారు. ఈ కా ర్యక్రమంలో జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, వైస్ ఎంపీపీ చీటి స్వరూపవెంకట్రావ్, ఆయాగ్రామాల ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, ఎంపీడీఓ రామకృష్ణ, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించాలి : ఎంఈవో

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాదించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహారెడ్డి అన్నారు. హుజురాబాద్ మండల కేంద్రంలోని సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ ఎంపిటిసి గూడిపాటి సరిత జైపాల్‌రెడ్డి 1వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, పరీక్ష సామాగ్రిని అందజేసారు. సుమారు 4లక్షల విలువతో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1500మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల విధ్యాధికారి వెంకట నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పరీక్షలంటే భయం భయం వీడాలని, ఏకా గ్రత, పట్టుదలతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాదించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలు, సమస్యలున్న ఉపాద్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, సేవా దృక్పథంతో గ్రామ ఎంపిటిసి గూడిపాటి సరిత జైపాల్‌రెడ్డి ముందుకు వచ్చి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, సామాగ్రిని అందించడం గొప్పతనమని అభినందించారు. అనంతరం ఎంపిటిసి సరిత జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికావద్దని, లక్ష్యాన్ని



ఎంచుకుని ఆదిశగా ముందుకు సాగాలన్నారు. చదువుతోనే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యర్తుల ఉన్నత చదువులకు తనవంతు సహాయం చేస్తునే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మంద మంజుల, ప్రదానోపాధ్యాయులు భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాంప్రసాద్, పవన్‌కుమార్, ఎల్లయ్య, శ్రీనివాస్, విజయలక్ష్మి, శ్రీలత, రహింలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని అధిక దిగుబడులు సాధించాలి : ఎవో

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

రైతులు సాంకేతిక పరిజా ్ఞనం పెంపొదించుకుని అధిక దిగుబడులు సాధించాలని హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి (ఎవో) చందుపట్ల సునీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ అమలు పరుస్తున్న రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక రైతు వేదికలో రైతులతో నేరుగా శాస్త్రవేత్తలు, అదికారులు మాట్లాడే వీలుగా వీడియో కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసారు. మంగళవారం హుజురాబాద్‌లోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ శాఖ రాష్ట్ర అధికారులు, శాస్త్రవేత్తలు రైతులతో స్వయంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేసారు. మామిడిలో పిందలు రాలుట నివారణ సూచనలను శాస్త్రవేత్త డాక్టర్ సుచిత్ర, అధిక వేడి వాతవారణంలో పంటలలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమ అనంతరం వ్యవసాయ అధికారి సునీల్‌కుమార్, విస్తరణ అధికారి సతీష్‌రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేసుకునేలా రైతు నేస్తం కార్యకమం ఉపయోగపడుతుందని, ఇట్టి అవకాశాన్ని నియోజకవర్గ రైతులు తప్పక వినియోగించుకోవాలని ప్రతి రైతు మంగళవారం ఒక గంట సమయాన్ని రైతు వేదికలో వెచ్చించి సాంకేతిక పరంగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఐలయ్య, టి-ఫైబర్ సాంకేతిక సహాయకుడు లక్ష్మణ్‌లతో పాటు రైతులు పలువురు పాల్గొన్నారు.

## మాక్ పోలింగ్ విధానం పై అవగాహన

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ విధానంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యార్థులు విధ్యార్థి దశ నుండి రేపటి భావి పౌరులుగా ఎదుగుతారని, స్వచ్ఛమైన ప్రభుత్వ ఏర్పాటు కావాలంటే ఓటు విలువ ప్రతి పౌరునికి తెలియవలసిన అవసరం ఎంతో ఉందని, అందుకని విద్యార్థుల నుండి తన తల్లిదండ్రులకు సమీప కుటుంబ పౌరులకు ఓటు విలువ అవగాహన కల్పించుట కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ అసిస్టెంట్ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వేణుగోపాల్ అనుమతితో విద్యార్థులచే మాక్ ఎలక్షన్ నిర్వహణలో భాగంగా నామినేషన్ విధానం అభ్యర్థుల ప్రచారం, పోలింగ్ స్టేషన్ నిర్వాహణ పోలింగ్ విధానం ఓట్ల లెక్కింపు గెలుపొందిన అభ్యర్థుల ఎన్నికతో పాటు ప్రమాణ స్వీకారం విద్యార్థిని, విద్యార్థులతో ఆదర్శంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వావిలాల విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పత్తి గరిష్ట ధర రూ. 7800

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం పత్తి ధరలు పెరిగాయి. ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పత్తి ధరలు ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. ప్రభుత్వ మద్ధతు ధరల కంటే తక్కువగా పత్తి ధరలు పలికాయి. రైతులు పండించిన పత్తిని నాణ్యత ప్రమాణాలకు లోబడి కొంత మేరకు ప్రభుత్వ మద్ధతు ధరలకు సిసిఐ కొనుగోలు చేసింది. కానీ నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని ౯ ఈ సంవత్సరం రైతులకు గిట్టుబాటు ధర లేక అటు పంట దిగుబడి ఆశించిన మేరకు రాక పోవడంతో రైతులు రెండు విధాలుగా నష్టపోయారు. కానీ మంగళవారం రైతులు 58 వాహనాలలో 745 క్వింటాళ్ళ విడి పత్తిని విక్రయానికి తీసుకురాగా పత్తి గరిష్ట ధర రూ. 7800, మోడల్ ధర రూ. 7600, కనిష్ట ధర రూ. 6500 కు వ్యాపారులు కొనుగోలు చేశారు. 6 మంది రైతులు 11 క్వింటాళ్ళ పత్తిని సంచులలో తీసుకురాగా గరిష్ట పత్తి ధర రూ. 7000, మోడల్, కనిష్ట ధర రూ. 6100 చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారని మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్ తెలిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు..

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జనగాని మల్లయ్య మంగళవారం తాటి చెట్టుపై నుండి జారీ కింద పడడంతో తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్థులు తెలిపారు. గాయపడిన గీత కార్మికుడికి చికిత్స కోసం వెంటనే 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## ఎంపి బండి సంజయ్ కి కృతజ్ఞతలు.. జేడిఎస్ నేత వాసు వడ్లూరి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

సికింద్రాబాద్ నుండి దానాపూర్ కు వెళ్ళే దానాపూర్ - పాట్నా ఎక్స్‌ప్రెస్ బుధవారం నుండి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఆపేందుకు కృషి చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కి జనతాదళ్ (సెక్యులర్) పార్టీ జేడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ఈ ప్రాంత ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జమ్మికుంట రైల్వే స్టేషన్ మాట్లాడుతూ ఏళ్ళ తరబడి దూర ప్రాంతాలకు వెళ్ళడానికి కొన్ని రైళ్ళు ఆగేవి కాదని, బండి సంజయ్ కుమార్ కేంద్ర రైల్వే మంత్రితో మాట్లాడి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ఆపేందుకు కృషి చేయడం హర్షించదగ్గ విషయమని ఈ సందర్భంగా ఎంపికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజశేఖర్ రెడ్డి, కొత్తగట్టు రాజేష్, మడిపల్లి అశోక్, మేకల రత్నం, సంగ పోచయ్య యాదవ్, మురహరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ అంగడి వేలం 15లక్షల 55వేలకు దక్కించుకున్న గూడ్డేల్లుల



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ప్రతి గురువారం జరగనున్న తై బజార్ (అంగడి) నడుపుకొనుటకు మంగళవారం హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను, అంగడి వేలం పాటలు జరిగాయి. ఈ వేలంలో గూడ్డేల్లుల రాజేష్ అనే వ్యక్తి ఒక సంవత్సరానికి గాను 15లక్షల 55వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నట్లు మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పత్రిక విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ సంపత్‌రావు, సిబ్బందిలతో పాటు పలువురు పాల్గొన్నారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న రాజేష్‌ను మున్సిపల్ చైర్మన్ రాధిక శాలువాతో సత్కరించారు.

## పైరవులకు తావులేదు.. సిఐ హరికృష్ణ



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల పోలీస్ స్టేషన్ కు వచ్చేవారు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నేరుగా స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను పరిష్కరించుకోగలరని సిఐ హరికృష్ణ తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చేదారిలో గతంలో ఉన్న భారీ కేడింగ్ లను తొలగించడం జరిగిందని తెలిపారు. కావున ప్రజలు పోలీస్ స్టేషన్ కు నేరుగా రావచ్చునని, తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోగలరని సిఐ తెలిపారు.

## ప్రమాదకరంగా ఉన్న మంచీనీటి బావిని పరిశీలించిన ఎంపిడివో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం శ్రీరాములపల్లి గ్రామంలోని బిడీల కంపెనీ బావిని మండల ఎంపిడివో బాబు, ఏపివో రమేష్ పరిశీలించారు. ప్రమాదకరంగా ఉన్న బావికి మరమ్మత్తులు చేయాలని గ్రామస్థులు చేసిన విన్నపం మేరకు మంగళవారం పరిశీలించినట్లు ఎంపిడివో బాబు, ఏపివో రమేష్ తెలిపారు. అనంతరం ప్రజలకు ప్రమాదకరంగా ఉండబడిన బావి పునర్నిర్మాణం కోసం పై స్థాయి అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు చేపడతామని గ్రామస్థులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, విరాటి మాధవ రెడ్డి, దేశిని ప్రవీణ్, మేకల రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంఎస్.రాజ్‌ఠాకూర్ కృషి ఫలితంగానే నిధులు వచ్చినవి

బహిరంగ విచారణకు సిద్ధమేన అని సవాల్ చేసిన మేయర్, కార్పొరేటర్లు

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వ్యాఖ్యలపై ఖండన



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజ్‌ఠాకూర్ కృషి ఫలితంగానే నిధులు వచ్చాయని నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేటర్లు అన్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత రెండు రోజుల క్రితం చేసిన ఆరోపణలు వారు ఖండించారు. అవసరమైతే బహిరంగ విచారణలో తేల్చుకుందామా అని వారు సవాల్ చేశారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ కృషితోనే రామగుండం నగర పాలక సంస్థకు టియుఎఫ్ఐడిసి నిధులు విడుదలయ్యాయని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు పలువురు కార్పొరేటర్లతో కలిసి రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో తాము మంజూరు చేయించిన నిధులనే తాము తెచ్చినట్లుగా కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ చేసిన వ్యాఖ్యలను వారు ఖండించారు. గతంలో టియుఎఫ్‌డిసి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ అవి కాగితాలకే పరిమితమయ్యాయని మాజీ శాసన సభ్యులు చెప్పినట్లుగా నిధులు విడుదల కాలేదని మేయర్ తెలిపారు. నిధుల కొరతతో అభివృద్ధి పనులు చేపట్టడానికకి సతమతమవుతున్న తరుణంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ విజయం సాధించిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి టియుఎఫ్ఐడిసి నిధులు రూ.100 కోట్లు మంజూరు చేయించారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవతో విడుదలైన టియుఎఫ్ఐడిసి రూ.100 కోట్లు, డిఎంఎఫ్‌టి నిధులు రూ.10 కోట్ల రూపాయలతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో మున్సిపల్ చట్టాన్ని మార్చి మేయర్‌కు, కార్పొరేటర్లకు స్థానిక ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు అధికారం లేకుండా చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలకు నేరుగా నిధులు, ఆదాయం రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే నిధులు విడుదలవుతున్నాయని అన్నారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు బొంతల రాజేష్, దాతు శ్రీనివాస్, సాగంటి శంకర్, శంకర్ నాయక్, ఇంజపురి పులేందర్ తదితరులున్నారు.

## బండపల్లిలో ఉచిత వైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త: చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో కరీంనగర్ పట్టణానికి చెందిన కెల్విన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డూ) చింతలపల్లి సంతోష్ రెడ్డిల ఆధ్వర్యంలో కెల్విన్ ఆసుపత్రి వారు 300 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్యులు చింత సురేష్, గ్రీష్మ మేడ, గౌతమ్, వేణు, ప్రశాంత్ నాయక్ పరీక్షలు నిర్వహించారు. అన్ని వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాత నవీన్, చింతలపల్లి సంతోష్ రెడ్డిలు వైద్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ న్యాత విజయ, నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, కటకం మల్లేశం, పెద్ద ఎత్తున యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సిఇఆర్ క్లబ్‌లో వ్యాయామశాలను ప్రారంభించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఆర్జీ 1 జవహార్ లాల్ నెహ్రూ స్టేడియం పక్కన సిఇఆర్ క్లబ్‌లో నూతన వ్యాయామ శాలను జిఎం చింతల శ్రీనివాస్ మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ ం, వైద్య, ఆరోగ్యం కోసం ఎంతో ఖరు ్చ చేస్తుందని, ఇందులో భాగంగా సుమారు 7లక్షల వ్యయంతో అధునాతన జిఎం ఐటమ్స్ యంత్రాలతో నూతన జిమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులు తప్పకుండా వినియోగించుకొని చక్కటి ఆరోగ్యం పొందాలని జిఎం కోరారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం రాంమోహన్, పర్సనల్ ఎజిఎం లక్ష్మీనారాయణ, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, కార్పొరేటర్లు పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, అడ్డాల స్వరూప రామస్వామి, సివిల్ ఎజిఎంనాగేశ్వర్ రావు, సీనియర్ పిఒ, సెక్రటరీ బంగారు సారంగపాణి, రాజం, ప్రభాకర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజయ్య, సత్యనారాయణ, జాన్ కెనడి, పాషా, ఇతర అధికారులున్నారు.




# ఆదమరిస్తే అంతే సంగతి

- ప్రమాదపుటంచున ప్రయాణం
- రోడ్డు ప్రమాదాలకు నిలయంగా ముస్తాబాద్-పోతుగల్ ప్రధాన రహదారి
- గతంలో కోకొల్లలుగా ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు
- ఎప్పుడు ఏం జరుగుతోందని భయాందోళనకు గురవుతున్న ప్రయాణికులు

ముస్తాబాద్, ప్రభాతవార్త:

ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్-పోతుగల్ ప్రధాన రహదారి మీద ప్రయాణమంటేనే ప్రజలు జంకుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేసే వారు ఆదమరిస్తే అంతే సంగతులు అన్న పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి. నిత్యం వందలాది వాహనాలు ఈ ప్రధాన రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తాయి. అయితే ప్రధాన రహదారిపై వీరబ్రహ్మేంద స్వామి గుడికి వెళ్లే మార్గం సమీపంలో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆర్అండ్‌బి అధికారులకు వచ్చిన సూచనల మేరకు అక్కడి వరకు ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఆ తరువాత నుంచి డబుల్ రోడ్డు ఉంటుంది. అయితే అక్కడ ఎలాంటి సూచికలు గానీ, ప్రమాదపు హెచ్చరికలు గానీ, స్పీడ్ బ్రేకర్స్ గానీ లేని కారణంగా నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫోర్ లైన్ ఎండింగ్ పాయింట్ వద్ద డబుల్ రోడ్డు ఎంట్రింగ్ పాయింట్ వద్ద కల్వర్టు ఉన్న కారణంగా ప్రమాదాలు అనేకం చోటు చేసుకుంటున్నాయి. కల్వర్టుకు సంబంధించి గేట్ల గోడ, రోడ్డుకు సంబంధించి డివైడర్‌ను గతంలో కొన్ని వాహనాలు ఢీకొట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే రాత్రి వేళల్లో మరింత ప్రమాదకర పరిస్థితులు ఇక్కడ నెలకొంటున్నాయి. సమీపంలో ఎలాంటి వీధి లేకపోవడం, రేడియంతో ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడం, కల్వర్టుకు మరో వైపు ఎలాంటి గోడ లాంటి నిర్మాణం లేకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారింది. ఒక వేళ వాహనాలు వేగంగా వస్తే కాలువలో పడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఎదురెదురుగా ఒకేసారి వాహనాలు గనుక వస్తే వాహనాల లైట్ల కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించడం ఇక్కడ ఇరుకుగా ఉన్న కారణంగా ఢీకొట్టుకునే ప్రమాదాలు కూడా ఉన్నాయి. అంతేగాకుండా వీరబ్రహ్మేంద స్వామి గుడి రోడ్డు మార్గంలో ఒక ప్రైవేట్ స్కూల్ కూడా ఉంది. ఈ స్కూల్‌కు సంబంధించి పిల్లలను తరలించే స్కూల్ వాహనాలు ఇక్కడే మలుపు తిరగాల్సి ఉంటుంది. అయితే మలుపు తిరిగే క్రమంలో పక్కనే ఎలాంటి గోడ నిర్మాణం లేకుండా ఉన్న కల్వర్టు వద్ద ప్రమాదపు అంచున మలుపు తిరగాల్సి పరిస్థితి నెలకొంది. ఇకవేళ కొంచం అదుపు తప్పిన వాహనం కాలువలో పడే అవకాశాలు కూడా ఉన్నాయి. గతంలో ఇదే ప్రదేశంలో కల్వర్ట్ డివైడర్‌ను ఒక ఫోర్‌వీలర్ వెహికిల్ ఢీకొట్టిన సంఘటన తెలిసిందే. అంతేగాకుండా మరో రోడ్డు ప్రమాదంలో వేగంగా వచ్చి ద్విచక్ర వాహనం ఫోర్ వే డివైడర్ ఢీకొట్టిన సంఘటన కూడా చోటు చేసుకుంది. ఇలా తెలిసిన ప్రమాదాలు కొన్నైతే తెలియని రోడ్డు ప్రమాదాలు మరెన్నో ఉన్నాయి. ఇన్ని రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ఈ రోడ్డు మీద ప్రయాణం చేయాలంటే ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రయాణికులు భయాందోళన గురవుతున్నారు. దురదృష్ట వశాత్తు పెద్ద ప్రమాదం జరిగాక అయ్యో అనే దాని కంటే ముందే జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించిన ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఈ ప్రాంతం విస్తరణ పనులు చేపట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



పెద్దపల్లి వార్త
పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపుర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పిఎం ప్రారంభోత్సవ కార్యక్రమాలను వర్చువల్‌గా వీక్షించిన బిజెపి నాయకులు



గోదావరిఖని, ప్రభాతవార్త

ఇటీవల వికసిత్ భారత్‌లో భాగంగా పలు రైల్వే స్టేషన్ పునరుద్ధరణ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టారు. పునరుద్ధరించిన 500 రైల్వే ప్రాజెక్టలను మహారాష్ట్ర నుంచి పిఎం నరేంద్ర మోడీ ప్రారంభించారు. రైల్వే స్టేషన్స్ పునర్దురణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలను రామగుండం రైల్వే స్టేషన్‌లో అధికారులు లైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి, నాయకులు హాజరై లైవ్ ద్వారా ప్రధాని మోడీ ప్రారంభోత్సవ కార్యక్రమాలను వీక్షించారు. అనంతరం రైల్వే అధికారులు కార్యక్రమానికి వచ్చిన కందుల సంధ్యారాణిని శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మెనేజర్ బస్వరాజు, డివిజనల్ రైల్వే మెనేజర్ బ్రతేష్ కుమార్, చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ కుమార్, బుకింగ్ స్టాఫ్ వాణి, ఆల్ డివిజనల్ ఆఫీసర్స్, కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, బిజెపి నాయకులు గాండ్ల ధర్మపురి, సతీష్, తోట కుమారస్వామి, పైతరి రాజు, సురేష్, వినయ్, చిలువేరు కుమారు, సైదులు, పిడుగు విజయ్, పవన్ సింగ్, క్రాంతి తదితరులున్నారు.

## వృద్ధులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్

ఈశ్వర కృప వృద్ధాశ్రమంను సందర్శించిన గోదావరిఖని టూటౌన్ సిఐ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వృద్ధులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్ అన్నారు. వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంను గోదావరిఖని టూటౌన్ సిఐ బి.రవీందర్ మంగళవారం సందర్శించారు. ఆశ్రమంలోని వృద్ధులను కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి సిఐ బి.రవీందర్ 25 కిలోల బియ్యాన్ని అందించారు. అనంతరం సిఐ బి.రవీందర్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీకు నా తరుపున, పోలీస్ స్టేషన్ తరుపున సహాయ, సహకారాలు అందుతాయని చెప్పారు. వృద్ధులకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి ధైర్యం నింపాలని అన్నారు. కార్యక్రమంలో ఈశ్వర కృప వృద్ధాశ్రమం అధ్యక్షులు పిటి.స్వామి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గంట సత్తయ్య, ఎల్.మాధవ రెడ్డి, ఎం.రామచందర్ రావు, కోటగిరి శ్రీనివాస రావు, జాకా సత్యనారాయణ పాల్గొన్నారు.

## రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ 2 జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రామగుండం పోలీస్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిఎం పరిచయం చేసుకొని, పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఏరియాకు సంబంధించిన శాంతి భద్రతల విషయాలపై వారు చర్చించారు. జిఎం వెంట ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ ఉన్నారు.



# పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

– ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త:
పట్టణ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల చొప్పదండిలో పదవ తరగతి విద్యార్థుల విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అద్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వి. రాజిరెడ్డి హజరై మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకువెళ్లాలని అలాగే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని దానికనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమానికి మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ హజరై మాట్లాడుతూ విద్యార్థులంతా కృషి చేసి 100% ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య హజరై మాట్లాడుతూ పాఠశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఎక్కువ మంది విద్యార్థులు పది జిపిఏ సాధజంచాలని కోరారు. 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో అంతర్జాతీయ మహిళ దినోత్స వం సందర్భంగా మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని హస్టల్ వార్డెన్ సత్యంను హస్టల్ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాల్ని ప్రదర్శించారు.




ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రబియ బాసిరి, జలపతి, జలీల్, పుష్పలత, శారద, సత్యనారాయణతోపాటు మిగితా ఉపాధ్యాయ సిబ్బంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవిత సిబ్బంది, ఎంఆర్సి, సిబ్బంది పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయిలో విద్యార్థి ప్రతిభ



చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్టస్థాయిలో ప్రతిభ కనబర్చి 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొగిలి లచ్చయ్య తెలిపారు. తెలంగాణ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలోసంగారెడ్డి ఈనెల 9,10 తేదీలలో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ 53 కిలోల విభాగంలో 8వ తరగతి విద్యార్తి టి. విశాల్ పాల్గోని రాష్టస్థాయిలో మూడో స్థానాన్ని సంపాదించినట్లు తెలిపారు. ఈసందర్బంగా పాఠశాల ప్రధానోపాద్యాయులు మొగిలి లచ్చయ్య మెరిట్ సర్టిఫికెట్ అందించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి




జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
పేదలకు అండగా కాంగ్రెస్‌పార్టీ నిలుస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గణేష్‌నగర్‌లో మాజీ కౌన్సిలర్ భూమాగౌడ్ గోపు రాజేష్, గణేష్ నగర్ యువత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలకు , మహిళలకు రైతులకు అన్నివిధాలుగా న్యాయం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీలోకి రావడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు.

## ఈ నెల 18న జగిత్యాల కు ప్రధాని మోడి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఈ నెల 18 న ప్రధాని నరెంద్ర మోడి జగిత్యాలకు వస్తున్నట్లు బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. త్వరలో జరుగనున్న పార్ల మెంట్ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి పబ్లిక్ మిటింగ్ లో ప్రధాని మోడి పాల్గొననున్నట్లు అయన తెలిపారు. ఈ మిటింగ్ సభ స్థలం ఎక్కడ అనేది ఇంక నిర్ల యించ లేదని ఎక్కడ ఏర్పాటు చేస్తే భాగుంటదో స్థలం పరిశీలిస్తున్నమని త్వరలోనే మిటింగ్ స్థలం ఎక్కడ అనేది తెలుపుతామన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

*మోతె,12మార్చి,ప్రభాతవార్త:*
మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఎస్సీ కాలనీవాసులు మంచినీళ్లకోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి డిఎంఎస్ఓ నిధుల నుండి సిరికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీకి 5వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ట్యాంక్ ఎస్సీ కాలనీలో నిర్మాణం కోసం ఎన్ఆర్ఈజిఎస్ నిధులనుండి 2లక్షల 20వేల రూపాయల నిధులు బోర్ కోసం విడుదల కావడంతో ఎస్సీ కాలనీలో వేసిన బోర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, సిరికొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నందిగామ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు కొప్పరాజు సతీష్‌బాబు, గునగంటి వెంకటనారాయణ, రామస్వామి, వెంకట్ రెడ్డి, ఉప్పల వీరస్వామి, నందిగామ రామిరెడ్డి మాజీ ఉప సర్పంచ్ బోర్ర మధుసూదన్, మాజీ వార్డు మెంబర్ జలంధర్‌రెడ్డి, గోవర్ధన్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుబోర్ర వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నార

## పంటలు ఎండిపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

*గుండాల ప్రభాతవార్త:*
భూగర్భ జలాలు అడుగంటి పోయి ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ దళిత మోర్చా మండల శాఖ అధ్యక్షులు చేడ నాగన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పచ్చని పంటలు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండిపోయిన పంటలు మూగజీవాలకు మేతకు అమ్ముకోవాల్సి న దుస్థితి గ్రామాల్లో నెలకొన్నది. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని తక్షణమే గుండాల మండలాన్ని కరువు ముండలంగా ప్రకటించి వ్యవసాయ రైతంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుంచి సాగునీటి జలాలను తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ నెల 18న జగిత్యాల కు ప్రధాని మోడి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
ఈ నెల 18 న ప్రధాని నరెంద్ర మోడి జగిత్యాలకు వస్తున్నట్లు బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు తెలిపారు. త్వరలో జరుగనున్న పార్ల మెంట్ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ స్థాయి పబ్లిక్ మిటింగ్ లో ప్రధాని మోడి పాల్గొననున్నట్లు అయన తెలిపారు. ఈ మిటింగ్ సభ స్థలం ఎక్కడ అనేది ఇంక నిర్ల యించ లేదని ఎక్కడ ఏర్పాటు చేస్తే భాగుంటదో స్థలం పరిశీలిస్తున్నమని త్వరలోనే మిటింగ్ స్థలం ఎక్కడ అనేది తెలుపుతామన్నారు.




## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపలిల్ల సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిదిలోని ఆర్నకొండ, రాగంపే, రేవేల్లి దేశాయిపేట గ్రామాల్లో మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిసి రోడ్లకు చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటిస్తూ, అధికారుల పర్యవేక్షణలో పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మెన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, ఎంపిటిసి సభ్యులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి,, కూకట్ల తిరుపతి, గొల్ల సునంద, మాజీ ఎంపిటిసి రంగన్న, ఎంపిడిఒ వేణుగోపాల్‌రావు, మాజీ సర్పంచ్‌లు ఆయా గ్రామాల కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గోన్నారు.

## రాగంపేట నీటి సమస్యలపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం



చొప్పదండి ప్రభాతవార్త:
రాగంపేట నీటి సమస్యలపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు రాగంపేట ఎంపిటిసి సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ మేరకు మండల పరిధిలోని రాగంపేట గ్రామంలో పర్యటనకువచ్చిన శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యంకు స్థానిక ఎంపిటిసి చొప్పదండి ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి రాగంపేట గ్రామ సాగు, త్రాగునీటి సమస్యలు తీర్చాలని వినతిపత్రాన్ని సమర్పించారు. శనగకుంట సమీపంలోని లక్ష లీటర్ల ఉపరితల ట్యాంకు శిథిలావస్థకు చేరిందని నూతన ట్యాంకు నిర్మాణానికి అదేశించాలని కోరారు. అదేవిదంగా రాగంపేటబీరంపల్లి వద్ద గల ఎల్లంపల్లి పైప్‌లైన్ గేట్ వాల్వ్ రిపేరు చేయించి కోమటికుంటను నీటితో నింపాలని కోరారు. లేనట్లయితే రాగంపేటలోని ఎస్‌సి కాలనీతోపాటు ఇతర బజార్లకు త్రాగునీరు అందదని, దానితోపాటు కోమటికుంట కింద గల 200 ఎకరాల ఆయకట్టు కు నీరు అందదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు శాసన సభ సభ్యులు మేడిపల్లి సత్యం సానుకులంగా స్పందించారు.

# సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**
వేములవాడ అర్బన్ మండలం సంకపల్లి గ్రామానికి ఎంపి బండి సంజయ్ నిధుల నుండి 14 లక్షల నిధులు అభివృద్ధికి కేటాయించడం పై ఎంపిటిసి బుర్ర లహారీ ఎంపిపికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిటిసి బుర్ర లహారిక శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.... సంకెపల్లి గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీల కొరకు నిధులు మంజూరు చేసిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో కూడా నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్న బండి సంజయ్ కి సంకెపల్లి గ్రామ ప్రజల పక్షాన, భారతీయ జనతాపార్టీ కార్యకర్తల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అద్యక్షులు చింతపల్లి వెంకటేశ్వర రావు, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక అనిల్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెకర్ల లక్ష్మణ్, జింక శ్రీనివాస్, నాగుల రాము, బూత్ అధ్యక్షులు నాగుల సురేష్, సిల్వేని ప్రశాంత్, నాగుల పూర్ణచందు, మండల కార్యదర్శి జింక శేఖర్, గౌడ సంఘం అధ్యక్షులు దశ గౌడ్, జింక ఎల్లయ్య, జింక చందు, మచ్చ తిరుపతి, మరవేణి బాలయ్య, చెపురి మనోహర్, మరవేణి దుర్గయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మొరంతో చెరువు పూడ్చివేత పై ఫిర్యాదు

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలోని మత్తడి సూరప్ప చెరువు ప్రాంతంలో మట్టి నింపి చెరువు ప్రాంతాన్ని దురాక్రమణకు పాల్పడుతున్నారని, గతంలో ఈ ప్రాంతంలో మొరం నింపి చెరువును ఆక్రమణ చేపట్టడంపై ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని మల్యాల కు చెందిన మత్స్యపారిశ్రామిక సంఘం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు అక్రమంగా చెరువులో మట్టికుప్పలు నింపుతున్న ఘటనపై వారు మంగవారం ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ కు సమాచారం అందించి మల్యాల పోలీస్ స్టేషన్ లో తహశీల్దార్ కార్యాలయంలో కూడా ఫిర్యాదు చేశారు. అక్రమంగా చెరువును మట్టితో పూడ్చివేసి నష్టపరచడం వల్ల తమ జీవనోపాధిని దెబ్బతీస్తుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.



# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**
కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. సికిం ద్రబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామీణ, పట్టణ మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికై మహిళా శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమంకు ముస్తాబాద్ మండలం నుంచి మహిళలు ప్రత్యేక బస్సులో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే మహిళల అభ్యునత్ని కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించిందని అన్నారు. సమాజంలో మహిళల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే వడ్డీ లేని రుణాలు, 500లకే గ్యాస్ సిలిండర్ అందించామని అన్నారు. రాబోయే కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి గుండం నర్సయ్య, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాలకార్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్, తాళ్ల విజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు వేముల సత్యం గౌడ్, ఎల్సాని దేవయ్య తదితరులున్నారు.

# ఎస్సీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన వడ్డెపల్లి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**
భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఉత్తర్వుల ద్వారా భారత రాజ్యాంగ స్వయం ప్రతిపత్తి కలిగిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులుగా వడ్డెపల్లి రాంచందర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని లోక్ నాయక్ భవన్ ఐదవ అంతస్తులో ఆయన కార్యకలాపాలు ప్రారంభించారు. మూడేళ్ల పాటు కొనసాగే ఈ పదవీ బాధ్యతలు రాష్ట్రపతి, పార్లమెంట్‌కు అనుసంధానంగా కొనసాగనుంది. దేశం మొత్తం మీద చైర్మన్, వైస్ చైర్మన్ల తర్వాత నియమించబడే ముగ్గురు సభ్యులకు గాను ఒకరు మన తెలంగాణ రాష్ట్రం నుంచే అవకాశం దక్కడం, అందులో రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి అవకాశం దక్కడం పట్ల పలు పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పబ్లిక్ సెక్టార్ సంస్థలైన సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సిఎల్, ఇతర ప్రభుత్వ సంస్థల సంఘటిత, అసంఘటిత ఉద్యోగ, కార్మిక వర్గాల



సమస్యల సత్వర పరిష్కారాలు లభించనున్నాయి. వడ్డెపల్లి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఎన్టీపీసీ అడిషనల్ ఎన్‌బిసి మెంబర్ రాంనాత్ గణేష, పూర్వ ఎస్సీ కమిషన్ సభ్యులు కె.రాములు, రామగుండం ప్రాంతం నుంచి రావుల రాజేందర్, వడ్డెపల్లి శంకర్, భాస్కర్ రెడ్డి, సాగర్, రాజు, తోట వేణు, గాలిపల్లి తిరుపతి, క్రాంతి పాల్గొన్నారు.

# ఓసిపి 3 రిలే బి కమిటీ ఎన్నిక

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
సింగరేణి ఓసిపి 3 రిలే బి కార్మికుల సమావేశం ఎఐటియుసి కార్యాలయంలో మంగళవారం జరిగింది. సమావేశంలో హెచ్‌ఎంఎస్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ జంగిలి లక్ష్మయ్య ఎఐటియుసిలో చేరగా, యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్ కండువా కప్పి ఆహ్వానించారు. సమావేశంలో రిలే బి కమిటీని ఎన్నుకున్నారు. కమిటీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్ సెక్రటరీగా డి.ఈశ్వర్ రెడ్డి, రిలే బి సెక్రటరీగా జి.ధనుంజయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.సంపత్ రెడ్డి, సార శ్రీనివాస్, జంగిలి లక్ష్మయ్య, 60టి ఇన్‌ఛార్జిగా అనిల్‌కుమార్, షవల్ ఇన్‌ఛార్జిలుగా అగ్గు శ్రీనివాస్, రాజిరెడ్డి, కేబుల్ బాయ్ ఇన్‌ఛార్జిగా సిహెచ్.రాజ్‌కుమార్, జనరల్ మజ్దూర్ ఇన్‌ఛార్జిగా ఎ.మధూకర్ రెడ్డి, డెలిగేట్స్‌గా టి.రాజ్‌కుమార్, ఎ.స్వామి, రఘుపతి రెడ్డి, ఎల్.శ్రీనివాస్, ఎ.పోషన్న, సతీష్, రాజేశం, సుధీర్, ఎం.రవికుమార్, పి.రాజేష్, సంతోష్, రాజేశం, శ్రీధర్, పి.తిరుపతి, రవీందర్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కె.రాజారత్నం, బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్, ఉపాధ్యక్షులు బి.అన్నారావు, సహాయ కార్యదర్శి బి.శ్యాంసన్, ప్రాజెక్ట్ సెక్రటరీ ఎజ్జ రాజయ్య పాల్గొన్నారు.





# కదనభేరి సభకు భారీగా తరలివెళ్ళిన జమ్మికుంట బిఆర్ఎస్ శ్రేణులు



**మల్యాల, ప్రభాత వార్త:**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, మేళకువలు, సూచనలు అందించడానికి వీలుగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కోరారు. మంగళవారం మల్యాలలోని రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ప్రతి మంగళ, శుక్రవారం రోజు రైతులతో వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ అంశాలపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత పిందెలు రాలడం, వాటి నివారణ చర్యలతో పాటు అధిక ఉష్ణోగ్రత పంటలకు నష్టం అంశంపై శాస్త్రవేత్తలు శ్రీనివాస్, సుచిత్రలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, మండల అధికారి చంద్ర దీపక్ తో పాటు ఏఈవో లు మంజుల, కారుణ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

# రైతు నేస్తం అవగాహన సదస్సు ముఖాముఖి



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**
హనుమాజీపేట రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వేసవికాలంలో మామిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పూత పిందె రాలుట నివారణ గురించి వేసవిలో అధిక ఉష్ణోగ్రతల వివిధ పంటలలో కలుగు మార్పుల గురించి, సేంద్రియ వ్యవసాయం పై శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ నందు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, మండల వ్యవసాయ అధికారి జి. సాయికిరణ్, చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గా రాజ్, ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, వేములవాడ నియోజకవర్గ పరిధిలో గల ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 14 నుండి కొండగట్టు అంజన్న ఆలయంలో పవిత్రోత్సవాలు

**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 14 నుండి 16 వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. ప్రతి యేటా వైభవంగా జరిగే హనుమాన్ జయంతి వేడుకలకు ముందు సాంప్రదాయ రీతిలో జరిగే పవిత్రోత్సవాలు ఈనెల 13న సాయంత్రం అంకురార్పణతో మొదలవుతుందని ఆయన తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి

– ముస్తాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ



ముస్తాబాద్, ప్రభాతవార్త.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, జడ్పిటిసి గుండం నర్సయ్య అన్నారు. ముస్తాబాద్‌మండలంలో స్పెషల్ డెవలప్‌మెంట నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు భూమి పూజ చేసి మంగళవారం పనులను ప్రారంభించారు. మండలంలోని సేవా లాల్ తండా గ్రామంలో డ్రైనేజీ, తాగునీటి బోరు, హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు నెల రోజుల లోపల అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పెషల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం చేపట్టారని అన్నారు. సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలానికి వచ్చిన నిధుల ద్వారా మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించి ప్రజల పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వచ్చారని, అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించి, పార్లమెంట్‌కు పంపిస్తే రాష్ట్రానికి నిధులు తెప్పించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్లకొండ కిషన్ రావు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, ఆంజనేయులు, శ్రీనివాస్, గన్నివారిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, సేవాలాల్ తండా గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద మున్న నాయక్, చిన్న మున్న నాయక్, స్పెషల్ ఆఫీసర్ వంశీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోర్టుకు గైర్హాజరవుతున్న ఐదుగురు వ్యక్తుల రిమాండ్

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

కోర్టుకు గైర్హాజరవుతున్న ఐదుగురు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో నిందితులైన వ్యక్తులు కోర్టుకు వాయిదా ప్రకారం రావడం లేదని సిరిసిల్ల మేజిస్ట్రేట్ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా, ఆ నాన్ బెయిలబుల్ వారెంట్‌పై తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ సిబ్బందితో కలిసి తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్క్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు పల్లవి ఏసు రాజు, రాజేశ్వరీ, సిరిసిల్ల గ్రామానికి చెందిన కాసర్ల సాయి కుమార్, రహీం ఖాన్‌పేట గ్రామానికి చెందిన గుడిసె దేవలయ్యలను మంగళవారం రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. చింతల తానకు చెందిన మేడకొక్కుల రోహిత్‌ను బుధవారం రిమాండ్‌కు పంపగా, మొత్తం ఐదుగురు వ్యక్తులను రిమాండ్ తరలించినట్లు తెలిపారు. కోర్టుకు వాయిదా ప్రకారం హాజరైతే మంచిదని ఎస్ఐ పేర్కొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలోని 45 పోలింగ్ కేంద్రాలను సిరిసిల్ల ఆర్డీఓ ఎల్.రమేష్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ముస్తాబాద్ తహశీల్దార్ ఆర్.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

– ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు



ముత్తారం, ప్రభాతవార్త.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు హెచ్చరించారు. ముత్తారం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాత నేరస్తులు ప్రతి వారం పోలీస్ స్టేషన్‌లో విధిగా హాజరు కావాలని, తద్వారా నేరస్తులపై పోలీసు నిఘా ఉంటుందని అన్నారు. ఎవరైనా నేరస్తులు విధిగా పోలీస్ స్టేషన్‌కు హాజరు కాకపోతే వారిపై చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి నుంచే మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# హర్షవర్ధన్‌పై దుష్ప్రచారం తగదు

– సిపిఎస్‌టీఈఏ జిల్లా అధ్యక్షుడు హరికృష్ణా రెడ్డి

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిపై కొన్ని శక్తులు పని గట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నాయని, ఇది సరైందికాదని సిపిఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హర్షవర్ధన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉపాధ్యాయ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలపైన 317 జీవో సిపిఎస్ రద్దు వంటి అంశాలపై విన్నవించి నిద్రాహారాలు మాని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే కొన్ని శక్తులు పనిగట్టుకొని కృషికి ఫలితం వచ్చేలా ఉందని తెలిసి కొన్ని ఉపాధ్యాయల సంఘాల నేతలు ప్రచార మాధ్యమాలతో వ్యతిరేకంగా ప్రచారం చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా హర్షవర్ధన్ రెడ్డిపై దుష్ప్రచారం మానుకోవాలని పేర్కొన్నారు.

# సింగరేణి అతిథి గృహ భవన్ శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే




గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రామగుండం నియోజక వర్గ అభివృద్ధి లక్ష్యంగా హైదరాబాద్‌లో సింగరేణి కార్మికుల సౌకర్యార్థం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నేతృత్వంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, గౌరవ అతిథులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్, తదితర ప్రముఖులు పాల్గొని సింగరేణి అతిథి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ నిరంతరం రామగుండం నియోజక వర్గం సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని, అలాగే సింగరేణి కార్మికుల సౌకర్యార్థం సింగరేణి అతిథి గృహ నిర్మాణ పనులను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, పలువురు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# నేడు సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ జిల్లా ఎంపిక పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిల్లా స్థాయి బాల బాలికల సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు నేడు బుధవారం సాయంత్రం 4గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పిజి అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి భాషబోయిన వాసు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 01.01.2009 జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 8919885111లో సంప్రదించాలని వాసు పేర్కొన్నారు.



## మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

# రెండవ సారి కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా గడ్డం మధూకర్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా గడ్డం మధూకర్ రెండవ సారి నియమితులయ్యారు. జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా గడ్డం మధూకర్‌ను రెండవసారి నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ నవీన్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తోపాటు సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి, నాయకులు మేడిపల్లి సత్యం, కవ ్వంపల్లి సత్యనారాయణకు ఈ సందర్భంగా గడ్డం మధూకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్తారం ఠాణాను తనిఖీ చేసిన గోదావరిఖని ఎసిపి



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం ఠాణాను గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బంది పని తీరు, రికార్డులు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ విధులు నిర్వహించాలని, శాంతి భద్రత పరిరక్షణే ధ్యేయంగా తమ విధులు చిత్తశుద్ధి నిర్వహించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. నేరస్థులు నేర ప్రవృత్తిని మానుకోవాలని, ఆ దిశగా పోలీసులు వారికి సూచనలు చేశాలని, ఎవరైనా నేర ప్రవృత్తిని కొనసాగిస్తే కఠినంగా వ్యవహరించాలని, నేరాలను నియంత్రించేందుకు అవసరమైతే చాలా నేరాల్లో నిందుతులుగా ఉన్న వారిపై పిడి యాక్ట్‌లు సైతం నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్, హెడ్ కానిస్టేబుల్ మధునయ్య, కానిస్టేబుల్ విజయ్, అశోక్ తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

చందుర్తి, ప్రభాతవార్త:

మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మండల పరిషత్ 15 ఫైనాన్స్ నిధులతో బోరు మోటార్‌కు లక్ష 30వేలు కేటాయించి, ఈ బోర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అన్ని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, గౌడ సంఘం అధ్యక్షులు కొండ లక్ష్మణ్, నాయకులు బైరగోని రమేష్, మాదాసు ప్రసాద్, కాసారపు గంగాధర్, వికృతి శ్రీనివాస్, కాశీనాథం గౌడ్, బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెసిఆర్ బహిరంగ సభకు తరలిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన కరీంనగర్ కదన బేరీ కార్యక్రమానికి చందుర్తి మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు తరలి వెళ్లారు. కెసిఆర్ పాల్గొన్న సమావేశానికి చందుర్తి సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు తరలి వెళ్లారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దప్పుల అశోక్, కొమ్ము రమేష్, అబ్రహం తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దంటూ, నిరాహారదీక్ష..ర్యాలీ

మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్దమవుతున్న ఇతర పార్టీల నాయకులను చేర్చుకోవద్దంటూ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బంటు రమేష్ అధ్వర్యంలో మంగళవారం పార్టీ కార్యాలయంలోని రాజీవ్‌భవన్ వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ముందుగా హనుమాన్‌పేట ఫ్లైఓవర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీదుగా రాజీవ్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో శిబిరం ఏర్పాటు చేసి నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేలు, ఎంపిలుగా, సర్పంచులు, ఎంపిటిసిలుగా గెలుపొందిన వారు పార్టీకి నమ్మకద్రోహం చేసి అధికార దాహంతో బిఆర్ఎస్ఎస్ పార్టీలో చేరన్నారు. అప్పై దశాబ్దకాలంగా కార్యకర్తలపై పలు రకాల వేధింపులు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని, అక్రమ కేసులు పెట్టి హింసించారని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అన్ని రకాల కుయుక్తులు చేస్తున్నారని, ఈ చర్యలను నియోజకవర్గ కాంగ్రెస్



కార్యకర్తలంతా తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దంటూ అల్టిమేటం జారీ చేయాలని, అప్పటి వరకు నిరాహారదీక్ష విరమించబోనన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, సైదిరెడ్డి, పోలగాని వెంకటేష్‌గౌడ్, వెంకన్న, వీరయ్య, నగేష్, సుధాకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పద్మ, లక్ష్మమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్

మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు అధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు మల్లు గౌతమ్‌రెడ్డిలు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత అరు ఏడు నెలలుగా జీతాలు రాక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్ జీతాలు విడుదల చేయాలన్నారు. గ్రామపంచాయతీలో కార్మికులను పెంచి తమ వేతనంలో కోత విధిస్తున్నారని అరోపించారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ప్రమాదం జరిగినప్పుడు రూ.10లక్షల నష్టపరిహారం అందించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం



కల్పించాలన్నారు. కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వారి వెంట సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, దయానంద్‌లున్నారు.

# ప్రత్యేక పూజలు..అన్నదానం

కోదాడటౌన్, మార్చి 12 ప్రభాతవార్త



స్థానిక అభయఅంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అలయ కమిటి అన్నదాన నిర్వాహకుల అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి అలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అలయ కమిటి ఛైర్మన్ జూపూడి అంజయ్య, కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త

మిర్యాలగూడ బిసి బాలికల గురుకుల పాఠశాలలో జరిగే అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటూ మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో పాఠశాల ఎదుట అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్ మాట్లాడుతూ బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, అర్‌సిఒలు ఉన్నతాధికారుల అదేశాలు లేకుండా ల్యాబ్ అసిస్టెంట్, స్వీపర్ పోస్టులను భర్తీ చేశారని అరోపించారు. అడ్మిషన్ల సమయంలో విద్యార్థుల కుటుంబ సభ్యుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటిన్నిటిపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే విచారణ చేయాలని డిమాండ్‌చేశారు. అయన వెంట డివిజన్ అధ్యక్షుడు జగన్, సుమాన్, అఖిల్, నగేష్, తరుణ్, సిపాయిలున్నారు.




# మస్జీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన

మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ముస్లీం సోదర, సోదరీమణులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున పట్టణంలోని సీతారాంపురంలో గల మస్జిద్-ఎ-అరాఫత్(చిన్నమస్జిద్)లో ఫజర్ సమాజ్ ప్రార్థనలను ముస్లీం సోదరులు, కౌన్సిలర్ జానీ, కాంగ్రెస్ నాయకుడు మోయిజ్, మత పెద్దలు, మస్జిద్ కమిటి, పట్టణానికి చెందిన పుర ప్రముఖులు, కాంగ్రెస్ ముస్లీం మైనార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా మస్జిద్‌కమిటి అధ్యక్షులు హఫీజ్‌యుద్దీన్‌పాషా, కార్యదర్శి మహబూబ్‌అలీ(బాబా), హజ్ సొసైటి మిర్యాలగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ ఎండి అర్షద్‌ఖాన్, ముస్లీం మత పెద్దలు, ఖలీల్‌దాజా యాజమాని ఎండి ముర్తుజాతో కలిసి ఎమ్మెల్యే బిఎల్ఆర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద ముఫ్తిఇమ్రాన్, అబ్దుల్‌అలాం, రిటైర్డ్ ఎస్ఐ గౌస్, కుర్బాన్‌అలీ, సమద్, కాంగ్రెస్ నాయకులు అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన హనుమ గంటి సత్తయ్య రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వెన్నెముక ప్రాబ్లంతో బాధపడుతున్నాడని ఆపరేషన్ చేయాలని, రూ. మూడునర లక్షల వరకు అవవుతుందని డాక్టర్లు తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యేను సంప్రదించగా సీఎంఆర్ఎఫ్ కింద అత్యవసర చికిత్స కోసం రూ.2,50,000 ఎల్‌వోసీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసా అలీఖాన్‌కు అత్మీయ సన్మానం



మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త

పేద కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మిర్యాలగూడ సినీ కళాకారుడు మూసా అలీఖాన్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌కి చెందిన అర్కే కళా ఫౌండేషన్ మూసాని గౌరవ అతిధిగా అహ్వానించి సన్మానించడం పట్ల సంస్థ అధినేత డాక్టర్ రంజిత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ స్ఫూర్తితో పేద కళాకారులను అదుకునేందుకు తనవంతు సహాయ సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## వందేభారత్ రైలు నిలపడం పట్ల బిజెపి నాయకుల హర్షం

మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త

మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో వందేభారత్ రైలు నిలుపుతూ రైల్వేశాఖ ప్రకటన చేయడం పట్ల బిజెపి నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. నేటి నుంచి అందుబాటులోకి రానున్న సౌకర్యాన్ని వర్తక వాణిజ్య పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ ప్రాంత ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి రోజు సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ రైలు వచ్చిపోయే సందర్భాల్లో ఒక్క నిమిషం పాటు మిర్యాలగూడ రైల్వే స్టేషనల్లో నిలపడం ద్వారా భక్తులకు ఎంతో ఉపయోగకరమన్నారు. అందుకు కృషి చేసిన కేంద్రమంతి కిషన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి సాధినేని శ్రీనివాస్‌రావు, బిజెపి నాయకులు రమేష్, పురుషోత్తంరెడ్డి, బండారు ప్రసాద్, సీతారాంరెడ్డి, సరిత, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ,మార్చి 12 ప్రభాతవార్త

ఘర్షణలో గాయపడి మిర్యాలగూడ ఏరియా అసుపత్రిలో చికిత్స పొందుతున్న దామరచర్ల మండలం గణేష్‌పహాడ్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రమావత్ సైదునాయక్‌ను మంగళవారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాప్రదర్శన విషయంలో రెండు వర్గాలకు జరిగిన గొడవలో సైదానాయక్ తలకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఏరియా అసుపత్రికి తరలించారు. సైదునాయక్ అరోగ్య యోగక్షేమాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈఘటనకు కారణమైన వారిని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ అధికారులను కోరారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృత కాకుండా చూడాలని కోరారు. అయన వెంట జడ్‌పిటిసి లలితాహాతీరాంనాయక్, మాజీ సర్పంచులు , గ్రామపెద్దలు, మాజీ వార్డు సభ్యులులున్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఉపాధ్యాయులు, పేరంట్స్ సమష్టి కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - పిల్లల కోసం పిటిఎం నిర్వహణ అంశంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్**





**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం పిటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు కల్పిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా గత 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యా శాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90శాతానికి చేరుకుందని అన్నారు. అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టిఈఎల్‌సి) బృందం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో విద్యా శాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైస్ మిల్లర్లు రైస్‌ను



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2022-23 యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ జివి.శ్యాం ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగికి సంబంధించి 2.06లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బిడ్డర్లకు వేలంలో కేటాయించి, ఈ ధాన్యాన్ని జిల్లాలో 132 రైస్ మిల్లర్లకు కేటాయించామని అన్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ 2023-24కు సంబంధించి సిఎంఆర్ డెలివరీ కూడా మొదలు పెట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎ.ప్రేమ్‌కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**- తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడండి - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం - అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో సాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరాపై వారు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనులు ఎక్కడ ఆగకుండా నిరంతరం అధికారులు పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు. వేసవి కాలం నేపధ్యంలో పట్టణంలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెంట్రల్ లైటింగ్ పనుల వల్ల దెబ్బతిన్న తాగునీటి పైపులైన్‌ను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాగునీటికి సంబంధించి ఏమైనా పనులు ఉంటే వెంటనే చేపట్టాలని సూచించారు. ఎక్కడ ఇబ్బంది రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో నల్ల పన్ను, ఇంటి పన్నుతో పాటు వివిధ రకాల పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని తెలిపారు. 100 శాతం వసూలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పాటు పలు అంశాలపై ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ కమీషనర్ నాగరాజు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్‌రావు, మున్సిపల్ ఏఈ రాజేశం, అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మానేరులో మట్టి పోసి అక్రమ వసూళ్లు

**- నిలువు దోపిడీ చేస్తున్న అక్రమార్కులు - చోద్యం చూస్తున్న అధికారులు**

**ముత్తారం, ప్రభాతవార్త:** మానేరులో మట్టి పోసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు అక్రమార్కులు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గర్మిళ్లపల్లి సరిహద్దులను కలుపుకొని మానేరు మధ్యన ఈ దందా కొనసాగుతుంది. గత కొన్ని నెలల నుంచి ఈ అక్రమ వసూళ్లు యథేచ్ఛగా కొనసాగిస్తూ అక్రమార్కులు లక్షలు గడిస్తున్నారు. ఈ అక్రమార్కుల దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. మానేరులో ఆ మట్టి మార్గం గుండా వెళ్లే వాహనాలకు వాహనాన్ని బట్టి ఇంత మొత్తం అని రేటు నిర్ణేశించుకొని మానేరు మధ్యలో టోల్ గేట్ ఏర్పాటు చేసి దర్జాగా వాహనదారుల ముక్కు పిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఓడేడు-ముత్తారంలో ఇసుక రీచ్‌లకు ఇసుక కొరకు వచ్చే లారీలు రూటు లేనప్పటికీ వరంగల్‌కు వెళ్లే లారీలు ఈ ప్రాంతం గుండా వెళ్తుండటంతో ఒక్కో లారీ నుంచి వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు అక్రమార్కులు క్యాష్ చేసుకుంటున్నారు. అంతేగాకుండా ద్విచక్ర వాహనానికి 30 రూపాయలు, నాలుగు చక్రాల వాహనానికి వంద రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మట్టి రోడ్డు వేసి ఇంత దర్జాగా అక్రమ వసూళ్ల దందా గత కొన్ని నెలల నుంచి కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చూసిచూడనట్లు వ్యవహరించడంతో మామూళ్ల మత్తులో అధికారులు తూగుతున్నారని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి ఈ అక్రమ వసూళ్ల దందాను అరికట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



# 18న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక

**- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల కమీషన్**




**మంథని - ప్రభాతవార్త :** మంథని మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను ఈనెల 18న నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ పార్థసారథి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంథని ఆర్డీవో హనుమ నాయక్‌ను ఎన్నికల అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 16వ తేదీన జరిగిన అవిశ్వాస తీర్మానంలో మున్సిపల్ చైర్పర్సన్‌గా ఉన్న పుట్ట శైలజ, వైస్‌చైర్మన్‌గా ఉన్న ఆరెపల్లి కుమార్‌లను బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7గురు కౌన్సిలర్లు పార్టీ మారి కాంగ్రెస్‌పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఇద్దరు కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాసం ద్వారా పదవుల నుండి తొలగించిన విషయం తెలిసిందే. ఖాళీ అయిన రెండు స్థానాలను ఈనెల 18న ఎంపిక చేయటం జరుగుతుంది. 9మంది సభ్యులు ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నిక లాంఛన ప్రాయం కానున్నది.

# మెడికల్ షాప్ సీజ్ చేసిన జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో అనుమతులు లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాప్‌ను జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ సీజ్ చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే లైఫ్‌లైన్ మెడికల్ పేరు మీద ఉన్న మెడికల్ షాప్ జులై-2018 సంవత్సరం నుండి మెట్‌పల్లి పట్టణంలో నడుస్తుంది. మెడికల్ షాపు లైసెన్స్ గడువు జనవరి -2024తో ముగిసినప్పటికీ షాపు యజమానీ రెన్యూవల్ చేసుకోకుండా తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. సమాచారం అందుకున్న డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీ చేసి షాపుల్లో ఉన్న పలు రకాల అల్లోపతిక్ మందులను సీజ్ చేయడం జరిగింది. జప్తుచేసిన మందులను విచారణ నిమిత్తం మెట్‌పల్లి కోర్టులో సమర్పించడం జరుగుతుందని తెలవడం జరిగింది. ఈ తనిఖీల్లో ఔషధ నియంత్రణశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.నర్సయ్య సమక్షంలో జరిగినాయి. తనిఖీల్లో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్,ఇతర జిల్లాల డ్రగ్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

## నిర్దేశించిన షెడ్యూల్ మేరకు

# పకడ్బందీగా పోషణ పక్షం అమలు

**- పోషణ పక్షం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పోషణ పక్షం పోస్టర్‌ను అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 9 నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం కింద నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సిహెచ్.మధుమోహన్, మంథని ఆర్డీఓ హనుమ నాయక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, పోషణ్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, డిసిపిఒ కమలాకర్, పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్ హసీబ్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

